

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 16, జూన్ 2025 — 16 పేజీలు





ప్రైవేట్ పాఠశాలలు అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్మకాలు

చోద్యం చూస్తున్న అధికారులు

నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు శూన్యం

అక్రమంగా నడుపుతున్న పాఠశాలలను సీజ్ చేయాలని.. విద్యార్థి సంఘాలు డిమాండ్

# ప్రయివేట్‌లో.. ఫీజులం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షిస్తూ వారిని పాఠశాలలకు రప్పించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. తీరా తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు తీసుకుని వెళ్లగా అక్కడ నర్సరీ నుంచి మొదలుకొని పదో తరగతి వరకు ఒక్కో తరగతికి ఒక్కో రేటు ఫిక్స్ చేసి డొనేషన్లు వసూలు చేస్తున్నారు. సీటు కోసం ఎవరితో పైరవీ చేయించినా తగ్గేదేలే అంటూ డొనేషన్లు చెల్లిస్తేనే పాఠశాలలో సీటు కేటాయిస్తున్నారు. ఈ విషయమై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు పెడచెవిన పెడుతున్నారు.


II లో...





16వ పేజీలో...


జిల్లా పాలనలో తనదైన

# ప్రత్యేక ముద్ర

ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీగా చర్యలు.. ఉత్తమ సేవలందిస్తున్న అందిస్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది కాలం పూర్తి











అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హార్ధిక శుభాకాంక్షలు

కె.బీమేష్, ఎంపీడీఓ, జమ్మికుంట | బి. వెంకటేశ్వర్లు, ఎంపీఓ, జమ్మికుంట

గుర్రం రాము, వావిలాల, మూగల అంజిరెడ్డి, మడిపల్లి
సింగిరెడ్డి మహేందర్, అంకుశాపూర్
ఇంగ్లే కిషన్, శంభుపల్లి, ఇంగ్లే రాజు, బిజిగిరిషరీఫ్,
వెంగళ రాములు, గండ్రపల్లి, కోడం స్వప్నప్రియ, జగ్గయ్యపల్లి,
కట్ట తారకరామారావు, కోరపల్లి, బండ ప్రసాద్, మాచనపల్లి,
ఉప్పుల ప్రవీణ్, నాగారం, దాసారపు అంకూస్, నాగంపేట
తోట రాజు, నగురం, కొల్లోజి సంధ్యారాణి, పాపయ్యపల్లి,
ముద్దమల్ల ప్రదీప్, పెద్దంపల్లి, కంచెర రంజిత్, సైదాబాద్,
పోరెడ్డి, నరేందర్‌రెడ్డి పాపక్కపల్లి, మొగిలిచర్ల కిషోర్, శాయంపేట,
కోడిగూటి శ్రీకాంత్, తనుగుల, తిరుపతి, వెంకటేశ్వరపల్లి
బొంగోని విష్ణుకుమార్, విలాసాగర్

పంచాయతీ కార్యదర్శుల సంఘం - జమ్మికుంట మండలం

## కనగర్తిలో పశు వైద్య శిబిరం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆద్వర్యంలోఆదివారంనిర్వహించిన పశువైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలోని పాడి రైతులు పశువులకువచ్చే సాధారణ రోగాలకు పశు వైద్యాధికారులుముత్యంరెడ్డి, మందులు పంపిణీ చేశారు సీజన్లో పశువుల ఆరోగ్యం పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ చైర్మన్ జిల్లెల్ల లక్ష్మా రెడ్డి.సూపర్వైజర్ శ్రీనివాస్రెడ్డి, బయాఫ్ సాగర్, శ్రీనివాస్, మహేశ్,కార్యదర్శి అండెం రాజిరెడ్డి. రైతులు పాల్గొన్నారు.

## చందుర్తిలో మాజీ జెడ్పిటిసి జన్మదిన వేడుకలు

చందుర్తి జూన్ 15 ప్రభాతవార్త:



చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు మాట్లాడుతూ నాగం కుమార్ 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్ యు ఐ కార్యకర్త, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షునిగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశాడని గుర్తు చేశారు, నాగం కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని మాట్లాడారు, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట శ్రీకాంత్, పోతుగంటి రంజిత్, పసుల ప్రణయ్ కుమార్, పొంచెట్టి వేంకటేష్, సంకోజీ హరీష్, వాసం శ్రీనివాస్, రామిడి హరీష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మరిమడ్లలో పోచమ్మ బోనాలు

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోనీ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోఘనంగా పోచమ్మ బోనాలు పండగ నిర్వహించారు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించరూ వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండాలని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు రైతు నేస్తం కార్యక్రమం లో పాల్గొనాలి

మాడుగులపల్లి, జూన్ 14ప్రభాతవార్త:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోమవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా, రైతు వేదికలలో, వీడీయో కాన్ఫరెన్స్ ద్వారా, రైతు భరోసా, రిజిస్ట్రేషన్, రైతులలో నెలకొన్న పలు సందేహాలపై, రేతూనేస్తం కార్యక్రమంలో, సోమవారం నాడు నిర్వహిస్తున్నందున, చిరుమర్తి పరిసర ప్రాంత రైతులు, ఈ వీడీయో కాన్ఫరెన్స్ లో పాల్గొని పలు, సమస్యలపై, సమాదానాలను తెలుసుకోనుటకు,రైతులు రైతు నేస్తం కార్యక్రమం లో పాల్గొనాలని, వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి పత్రిక సమావేశం లో తెలిపారు.

## దుర్గా మాత ఆలయ కమిటీ అధ్యక్షులుగా వెంకటేష్

చందుర్తి జూన్ 15 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని గల శ్రీ నవరత్న దుర్గామాత ఆలయ కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా పత్తిపాక వెంకటేష్ ఉపాధ్యక్షులుగా సిరికొండ తిరుపతి, కోశాధికారిగా మోతే బాబు,కమిటీ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గ్రామస్తుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు దారం నర్సయ్య, కార్యవర్గ సభ్యులు దారం రామచంద్రం, మేంగని పొంచే ట్టి తిరుపతి ,లింగాల తిరుపతి, ఈర్ణం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి గ్రామ ముస్లిం మజీద్ కమిటి ఎన్నిక

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ ముస్లిం మజీద్ కమిటిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మహమ్మద్ యాకూబ్, అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రజాక్, సెక్రటరిగా మహమ్మద్ మహమూద్, జనరల్ సెక్రటరీగా మహమ్మద్ సాధిక్, కోశాధికారిగా మహమ్మద్ రహమాన్, గౌరవ అధ్యక్షులుగా ముహమ్మద్ యాకూబ్, సలహాదారులుగా మహమ్మద్ అజ్మీర్, కమిటి సభ్యులుగా అల్లావుద్దీన్, జాఫర్, చాంద్ పాషా, రియాజ్, నబిసాబ్ అజీజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులు మాట్లాడుతూ.... ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మజీద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కుల పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవ పురుషుల పొదుపు సంఘ అధ్యక్షులుగా రవి ఎన్నిక

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని పాతవాడలో గల గౌడ సంఘం భవనం ఆవరణలో మాధవ పురుషుల పొదుపు సంఘం 11వ మహాసభ జరిగింది. హుజురాబాద్ పట్టణం లోని మాధవ పురుషుల పొదుపు సంఘం నూతన అధ్యక్షుడిగా తొర్రి రవి, ఉపాధ్యక్షులుగా కొలిపాక కార్తీక్, సభ్యులుగా రాజు, నరేష్, రాజేంద్ర ప్రసాద్, విష్ణుమూర్తి, అశోక్, యాదగిరి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం యొక్క వార్షిక నివేదికలు, ఇతర వివరాలను సంఘ సభ్యులకు వివరించారు. సంఘ సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు సంఘం ఆదాయ, వ్యయాల వివరాలను అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సంఘ సభ్యులు పసుల స్వామి, మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని వారి స్వగృహంలో వారాహి పూజ, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారాహి అమ్మవార్ల దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు పడి ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు.

## రేణుకా మాత గౌడ సంఘం అధ్యక్షులుగా బత్తిని ఎల్లా గౌడ్ ఎన్నిక

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రేణుకామాత గౌడ సంఘం అధ్యక్షులుగా బత్తిని ఎల్ల గౌడ్ వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు సంఘం నూతన అధ్యక్షులుగా బత్తిని ఎల్ల గౌడ్, ప్రధాన కార్యదర్శి గా వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా భైరగొని మల్లేశం గౌడ్ కోశాధికారి గా విక్కుర్తి అంజయ్య గౌడ్ సార నర్సయ్య గౌడ్ గౌరవ అధ్యక్షులుగా పొన్నం రవిచంద్ర గౌడ్ పులి రాజు గౌడ్ సభ్యులు గా బాలసాని తిరుపతి గౌడ్ ,పులి రాంగోపాల్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు

## మహిళపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన బిజిగిరి లక్ష్మి అనే మహిళపై దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత మహిళా పోలీస్ స్టేషన్ కి వచ్చి తన అత్త బిజిగిరి లక్ష్మి భర్త బాలయ్య మామ బిజిగిరి బాలయ్య అనే వ్యక్తులు భూమి విషయంలో గొడవపడి తన ఇంటి మీదికి వచ్చి కర్రతో తన తలపై బలంగా కొట్టడంతో తనకి రక్తగాయమైందని బాధిత మహిళ ఆదివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# కోరుట్ల పట్టణంలో తీవ్ర విషాదం



- వినాయకుల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు మృతి
- 8 మందికి గాయాలు
- చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలింపు









కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణ శివారులోని వినాయక విగ్రహాల తయారీ కేంద్రం ముందు విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు మృతి చెందగా ఆరుగురు గాయాలైన సంఘటనతో కోరుట్ల పట్టణంలో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణ శివారు ప్రాంతంలో గల జీఎస్ గార్డెన్ పక్కన బాలాజీ కళా ఆర్ట్స్ వద్ద ఆదివారం మధ్యాహ్నం సమయంలో వినాయక షెడ్ లోని వినాయకుని 10మంది యువకులు బయటకు తీసుకు వచ్చే క్రమంలో విద్యుత్ మెయిన్ లైన్ కు తగలడంతో వినాయక విగ్రహాన్ని పట్టుకున్న 10మంది కుప్పకూలిపోయారు. ఈ ప్రమాదంలో కోరుట్లకు చెందిన అలువాల వినోద్, మహారాష్ట్రకు బంటి అలియాస్ సాయినాథ్ లు మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా, 6గురుకి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ చేరుకొని ప్రమాదం జరిగిన తీరు, కారణాలు అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట సిఐలు సురేష్ బాబు, అనిల్ కుమార్, ఎస్సైలు శ్రీకాంత్,రామ్ చం ద్రం, నవీన్ కుమార్ తదితరులున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టణంలోని గణేష్ విగ్రహాల తయారీ కేంద్రంలో కరెంట్ షాక్ కు గురైన కార్మికుల పరిస్థితి ఫోన్ ద్వారా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అడిగి తెలుసుకున్నారు. కోరుట్ల సివిల్ హాస్పిటల్ డాక్టర్లతో క్షతగాత్రుల పరిస్థితిని తెలుసుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిఎం హెచ్ఓ ను ఫోన్ చేసి షాక్ కు గురైన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## పిల్లలు లేకపోవడంతో వేధింపులు... వివాహిత దారుణ హత్య

- హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల డిమాండ్



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన దార్ల రేణు శ్రీ (22) అనే వివాహితను మామ, అత్త, భర్త, ఆడపడుచు కలిసి హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. కాగా హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మహిళా సంఘాలు ఆరోపించారు.

**వివాహం.... వేధింపులు...**

రేణుశ్రీ వివాహం 5 సంవత్సరాల క్రితం గూడూరు గ్రామానికి చెందిన భద్రయ్య, శోభన, కూతురు రేణుశ్రీ, మేనత్త కొడుకు ఉదయ్ తో వివాహం జరిగింది. ఈ దంపతులకు పిల్లలు కలగకపోవడంతో తరచూ భర్త, అత్త, మామ, ఆడపడుచుల వేధింపులకు పాల్పడేవారని రేణుశ్రీ తల్లిదండ్రులు వాపోయారు. రేణుశ్రీ ని హత్య చేసి నీటి సంపులో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలన్న కుట్రతో మామ ఐలయ్య, అత్త కోమల, భర్త ఉదయ్‌లు కలిసి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.

**న్యాయం కోసం మహిళా సంఘాల డిమాండ్.....**

ఈ ఘటనపై గూడూరు మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించి రేణుశ్రీ అనే 22 ఏళ్ల వివాహిత మహిళ నీటి సంపులో పడి మరణించింది. ఆమె మరణం ఆత్మహత్య కాదని, హత్య అని రేణుశ్రీ ని హత్య చేసి నీటి సంపులో వేశారని మహిళా సంఘాలు ఆరోపించాయి. కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి బాధ్యులైన ఐలయ్య, కోమల, ఉదయ్ లను వెంటనే అరెస్ట్ చేయాలని, ఆలస్యం చేస్తే పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. రేణుశ్రీ హత్యకు కారకులను శిక్షించాలని రేవంత్ రెడ్డిని కోరారు. పోలీసులు ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరారు. ప్రత్యేకంగా శ్రద్ధ చూపి న్యాయం చేయాలని రేవంత్ రెడ్డిని మహిళా సంఘాలు కోరారు. హత్యకు కారకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.



# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన దుద్దెడ శంకర్ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిన శంకర్ వ్యవసాయ బావ వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారునికి ఇటీవల పెళ్లయి పెళ్లికి చేసిన అప్పులు, ఇందుకు తోడు వరి పంట అనుకూలించక, తన భర్త పట్టుకున్న మామిడి తోట లో వచ్చిన నష్టం తీర్చలేక, ఆరోగ్యం సహకరించక తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య పద్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంపై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రేమానందం తెలిపారు.

## హైనా దాడిలో పాడి లేగ దూడ మృతి



చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన రైతు పెసరు సమ్మయ్య తాను పెంచుకుంటున్న వ్యవసాయ పాడి లేగ దూడ హైనా దాడిలో మృతి చెందినట్లు తెలిపాడు. రైతు మాట్లాడుతూ ఎప్పటిలాగే లేగదూడను శనివారం రోజున పశువుల కొట్టం వద్ద ఉంచి ఇంటికి వచ్చానని, ఆదివారం తెల్లవారు జామున పొలం దగ్గరికి వెళ్లి చూసే సరికి లేగదూడ చనిపోయి ఉన్నట్లు తెలిపాడు. లేగదూడ చనిపోయిన తీరు, తిన్న అవయవాల ఆనవాలు చూస్తే హైనా దాడి లోనే లెగదూడ చనిపోయినట్లు రైతు తెలిపాడు. దాదాపు ఇరవై వేల విలువ కలిగిన దూడ చనిపోవడంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి తగిన నష్ట పరిహారం ఇప్పించాలని రైతు కోరుతున్నాడు.

## కారు ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం



చిగురుమామిడి, ప్రభాత వార్త: కొత్తపల్లి రాజీవ్ రహదారిపై శనివారం రాత్రి 11 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన నారాయణపురం లింగం (44) మృతి చెందినట్లు స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్న ముల్కనూరు గ్రామంలో నివాసం ఉండే యువకుడు నారాయణపురం లింగం కూలి పని చేసుకుని జీవిస్తూ ఉండేవాడు. శనివారం నాడు అతడి అత్తగారింటికి పోయి రాత్రి తిరుగు ప్రయాణం అయ్యారు. కొత్తపెల్లిలో దిగి సొంత ఊరైన చిన్న ముల్కనూరు గ్రామానికి రావడానికి రోడ్డు దాటుతుండగా రాజీవ్ రహదారిపై నుంచి కరీంనగర్ నుండి హైదరాబాదు వెళ్తున్న కారు అతివేగంగా ఢీకొట్టడంతో లింగం అక్కడికక్కడే తల పగిలి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఎల్ ఎం డీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. తన భర్త మరణంతో తాము దిక్కులేని వారం అయ్యామంటూ రోదించిన భార్య తీరు పలువురిని కంట తడి పెట్టించింది. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త : అనారోగ్య సమస్యలతో మానసికంగా బాధపడుతూ బావిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలం లోని మల్లన్నపేట లో చోటుచేసుకుంది. ఎస్ ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మల్లన్నపేట గ్రామానికి చెందిన లక్కాకుల లక్షీ ్మ (49) కొన్ని రోజులుగా మానసిక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది.పలు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న ఫలితం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త రాజమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వారికి పరామర్శ...



కోరుట్ల, ప్రభాతవార్త :
పట్టణ శివారులోని మెట్పల్లి రోడ్ లో విద్యుత్ శాఖ గురై గా మృతి చెందిన గాయపడ్డ క్షతగాత్రులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జగిత్యాల ఏరియా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. కోరుట్ల పట్టణంలోని బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది. భారీ వినాయక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 9 మంది గాయ పడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ద్వారా ప్రకటించారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :
రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు జన్మదిన వేడుకలను ఆదివారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, తాజా మాజీ కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, బద్ది మురళి సుజాత ,డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ ,మాల సంఘం అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గోరు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, కల్లూరి దేవయ్య, అన్నం చిరంజీవి ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శకులు దాసి చిత్రకళా నిలయాన్ని సందర్శించేలా కృషి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 15



నాగార్జునసాగర్ అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను సందర్శించే పర్యాటకులు బుద్ధవనం, నాగర్జున కొండ,నాగార్జునసాగర్ డ్యాం లాంటి పర్యటక ప్రాంతాలతో పాటు దాసి సుదర్శన్ స్మారక చిత్రకళా నిలయాన్ని సందర్శించే విధంగా అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ గాయకుడు కవి నకిరేకల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య అన్నారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో ఆదివారం మహాకవి శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ సాహిత్యం సమకాలీనత అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా అహ్మదా బాద్ విమాన ప్రమాదంలో అసువులు బాసిన వారికి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహాకవి గురజాడ భావా జాలాన్ని, భాషా జాలాని,సాహిత్యాన్ని ముందు తరం వారికి తెలియ చేయడానికి వచ్చిన గొప్ప కవి శ్రీశ్రీ అని అన్నారు కమ్యూనిజం భావాలతో కమ్యూనిజం భావాలతో వచ్చే కవిత ఐనా, కళా యినా,చిత్రకళ అయిన భావితరాలకు ఎర్రజెండాల రెపరెపలాడుతూ ఉంటుందన్నారు.. అనంతరం మహాకవి శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానం శ్రీశ్రీ సొంత దస్తూరి తో కార్టూన్లతో ఉన్నటువంటి గొప్ప పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు వ్యక్తులు మాట్లాడుతూ మహాకవి శ్రీశ్రీ గురించి ఆయన కవితల గురించి తెలియజేస్తూ దానితోపాటు దాసి సుదర్శన్ తో తమకున్న పరిచయాన్ని స్నేహాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్టూనిస్ట్ నరసింహ, ప్రభాకర్ కస్తూరి, రామలింగయ్య, రామ్మోహన్ రాజు,తిరుమల, స్వతంత్ర, కిరణ్మయ్,పాండు, మున్నా బాయ్,జగన్మోహన్ బాలేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే ప్రాధాన్యం

**త్వరలోనే కొండేటికి శ్రమకి తగిన ఫలితం**

**కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి**

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్యకు ఘన సన్మానం**



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 15 :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతిఒక్కరికీ తగిన ప్రాధాన్యముంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సీఎల్పీ మాజీ నాయకుడు కుందూరు జానారెడ్డి అన్నారు. కొండేటి మల్లయ్యను కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా, నాగార్జున సాగర్ లోని జానారెడ్డి నివాసంలో గజమాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొండేటి మల్లయ్య మొదటి నుంచి కష్టాపడ్డారని, ఆయన శ్రమకు తగిన ఫలితం త్వరలోనే లభిస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయనతో పాటు దళిత, విద్యార్థి, యూత్, కార్మిక సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని శాలవా పూలమాలలతో కొండేటి మల్లయ్యను ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలంపల్లి జానయ్య, కాటేపల్లి వెంకన్న, మాదుగుల పల్లి ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నకిరేకంటి సైదులు, కొండ భాస్కర్, కొండేటి శంకర్, తక్కెల్లపల్లి సైదులు, బూడిద విజయ్, ఎడవెల్లి విజయ్, వెంకటయ్య, నగేశ్, గార్లపాటి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ పదవ తరగతి , ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 14:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ , ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు ఈ నెల 12 తేదీ నుండి అవకాశం కలదని హాలియా ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గుండ కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన వారు, ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్ చదువు కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ తీసుకోవడానికి అవకాశం ఉన్నదని, టెన్త్ క్లాస్ పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు.

# కోరుట్ల వార్త



## పుణ్యక్షేత్రాలకు విహారయాత్రలకు కోరుట్ల డిపో నుండి బస్సు టూర్ ప్యాకేజీలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పుణ్యక్షేత్రాల దర్శనం కోసం, విహారయాత్రల కొరకు టీజీఎస్ ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించు కోవాలని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి యాదగిరిగుట్ట సురేంద్రపురి స్వర్ణగిరి పుణ్యక్షేత్రాలకు ఈ నెల 27న సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతున్నదని,ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. పుణ్యక్షేత్రాలను దర్శనం చేసుకొని ఆర్టీసీ బస్సులో క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని, పుణ్యక్షేత్రాలకే కాకుండా భక్తులకు అనుకూలమైన ప్రదేశాలు విహారయాత్రలకు కూడా బస్సులను ఏర్పాటు చేస్తామని 30 మంది ప్రయాణికులు ఉంటే వారి వద్దకే బస్సును పంపిస్తామన్నారు.

## సోగ్రాభిని పరామర్శించిన తిరుమల గంగాధర్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, కోరుట్ల పట్టణ మాజీ కౌన్సిలర్ సోగ్రాభి కి కాలుకు శస్త్ర చికిత్స జరిగింది. ఆదివారం వారి నివాసానికి వెళ్లి సొగ్రాభి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోగ్రాభి కుమారుడు ఏఆర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపిటిసి పులిమాల కృష్ణారావు జన్మదిన వేడుకలు

**పెద్దవూర జూన్ 15 ప్రభాతవార్త** పెద్దవూర మండల కేంద్రంలో పెద్దవూర మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా మహిళలకి, వృద్దులకు,చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయితగోని వెంకటయ్య కోక దేవదాస్, ఊర వెంకటేష్ పులిమల జగ్గీవన్, ఊర సురేందర్, ఊర విజయ్, లింగాల ప్రవీణ్, ఊరే ఇద్దమ్మా, పెరికె కమలమ్మ, ఊరే మాణిక్యమ్మ, ఊరే ముత్యాలు, ఒరే సాలమ్మ, ఊరు శ్యామలమ్మ, గార్లపాటి యాదమ్మ, ఒరే మారమ్మ, ఒరే సాలమ్మ, ఉండి గొర్ల లింగమ్మ, తరి గురవమ్మ, ఎల్లమ్మ, ఊరే శ్రవణ్, వెంకటమ్మ, యాదమ్మ, తదితరులు ఉన్నారు.



# పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

- జువ్వాడి నర్సింగరావు
- మండలంలో మొదటగా

### ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసే వారికి 10.116 బహుమతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఆదివారం మండలంలోని యామాపూర్ గ్రామంలో గల గూడేటి రెడ్డి ఫంక్షన్ హాల్ లో మండలంలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత ఇంటి కళను నెరవేర్చాలననే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు. పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇంటి కల అని, కాంగ్రెస్ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం అన్నారు. గ్రామాలలో జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని, ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గత పది సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మండలానికి కనీసం 100 ఇండ్లు కూడా మంజూరు చేయలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్



పత్రాలను అందజేస్తున్నామన్నారు. మొదటి విడతగా ఇబ్రహీంపట్నం మండలానికి 466 ఇండ్లు మంజూరు చేసిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మా ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడవద్దని రానున్న కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి అవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్దేశించిన స్క్వేర్ పిట్స్ స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని అందుకు అధికారుల, నాయకుల సహకారం తీసుకోవాలని కోరారు. పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేకపోయిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల వ్యవధిలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వం అభివృద్ధి చేయకపోవడం గత పది సంవత్సరాలుగా కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, మిషన్ భగీరథలో అవినీతి, చివరికి ఆడబిడ్డలకు పంపిణీ చేసిన బతుకమ్మ చీరలో సైతం అవినీతి చేసిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పరిపాలనను దృష్టిలో ఉంచుకొని, మరింత అభివృద్ధి కోసం ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధికి కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు మాటిచ్చారు. ఇంతకుముందు పలువురు నాయకులు మాట్లాడుతూ జువ్వడి నర్సింగరావు అధికారంలో లేకున్నా నియోజకవర్గాన్ని అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయించి ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. గడిచిన 15 నెల కాలంలో ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి కోసం 8 కోట్ల 64 లక్షలు వివిధ శాఖల నుంచి మంజూరు చేయించారని, అలాగే సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలకు మండలానికి 92 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం రానున్న కాలంలో ఇలాంటి వారినే ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మహిళా అధ్యక్షురాలు లెక్కడి నరసవ్వ, యామాపూర్ పిఏసిఎస్ చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, దూదిగాం గంగాధర్, భాస్కర్ రెడ్డి, పెంట లింబాద్రి, క్యాతం తిరుపతి రెడ్డి, తలారి ఆనంద్, రావుల గణేష్, శంకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## జాబితాపూర్‌లో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఆదివారం శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నల్ల పోచమ్మ బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు మహిళలు ఉపవాసం ఉండి బోనం నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల నడుమ అమ్మవారి మందిరానికి తీసుకెళ్లి అమ్మవారికీ నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## సాయి స్వాస్థ్య వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో చలిగల్ లో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ చల్ గల్ గ్రామంలో ప్రముఖ ఎండి న్యూరో డాక్టర్ ఎన్నాకుల రాము సుమారు 72 మంది రోగులకు ఉచిత చికిత్స చేయగా 20 మందికి సెకండరీ పరీక్షలు నిర్వహించారు జగిత్యాల సాయి స్వాస్థ్య వెల్నెస్ సెంటర్ కు వచ్చి ఉచిత రక్త పరీక్షలు చేయించుకుని తదుపరి చికిత్స పొందుతామన్నారు శ్రీ సత్య సాయి సుజల స్రవంతి ట్రస్ట్ బాపట్ల సీతారామరాజు పాల్తేపు భూమేశ్వర్ ఉచితంగా మందులు సమకూర్చారు ప్రతి మంగళ బుధ గురు వారములలో ఉచిత వైద్య సేవలు అందించి ఉచిత రక్త పరీక్ష చేసి ఉచిత మందులుపంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ఈ సెంటర్ ఆరంభించి గత సంవత్సరము పైగా ఇప్పటి వరకు 3800 మంది రోగులకు ఉచిత చికిత్స మందులతో లబ్ది పొందినట్ల నలుగురు చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్ చేపంచినట్లు సాయి స్వాస్థ్య వెల్నెస్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో చలి గల్ గ్రామ పంచాయతీ క్రటరీ శ్రీనివాస్ వూటూరి శ్రీకాంత్ ఉత్తూరి వాసు నాగలింగం సునీత మహేష్ పాల్గొని తమ సేవలు అందించారు

## నేడు ప్రజావాణి యథాతథం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి సోమవారం 16.యథా తథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి అవగాహన సదస్సుల కారణంగా రద్దు చేయబడిన ప్రజావాణిని తిరిగి ఈ సోమ వారం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తమ అర్జీలను సమర్పిం చవచ్చని సూచించారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కరీంనగర్ కి చెందిన ప్రముఖ వైద్యులు డా.భూమా రెడ్డ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

సూర్యాపేట టౌన్, జూన్ 15, ప్రభాతవార్త:

అహ్మదాబాద్ లోని విమాన ప్రమాదంలో 274 మంది మృతి చెందిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి మాట్లాడారు. మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి కలగాలని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మన ఊరు మన బడి పథకం నుండి బీర్పూర్ ప్రాథమిక పాఠశాలకు 43 డ్యూయల్ డెస్కులు సరఫరా

బీర్ పూర్ ప్రభాతవార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి పథకం నుండి పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలకు ఆదివారం రోజున 43 డ్యూయల్ డెస్క్ లు వచ్చినాయని ఇందులో టైప్ వన్ గ్రీన్ కలర్ 11, టైపు వన్ బ్లూ కలర్ 11, టైపు టు బ్లూ కలర్ 21 ఉన్నాయని ఈ డ్యూయల్ డెస్కులు "ద కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్" హైదరాబాద్ నుండి రావడం జరిగింది అని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా అనేక రకాల ఉచితంగా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నాయి ఇందులో డ్యూయల్ డెస్క్ లు,నోట్ బుక్స్,వర్క్ బుక్కులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రాగిజావ ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తుందని,



కావున ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించండి, "మన ఊరు మన బడి"ని కాపాడుకుందాం అని మండల విద్యాధికారి సిరూప నాగభూషణం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

# తైక్వాండో ప్లేయర్స్‌కి కలర్ బెల్ట్‌లు... సర్టిఫికెట్స్ పంపిణి

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



మెట్‌పల్లి పట్టణం రామ్ నగర్ యందలి మెట్పల్లి క్లబ్బు లో ఆదివారం రోజున మాస్టర్ తైక్వాండో క్లబ్ మెట్పల్లి అకాడమీ ప్లేయర్స్ కి జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ తరపున కలర్ బెల్ట్స్ మరియు సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గందే సంతోష్ కుమార్ మాస్టర్ విచ్చేసి తైక్వాండో ప్లేయర్స్ కి ఎగ్జామినేషన్ నిర్వహించి ప్రతిభగల స్టూడెంట్స్ అందరికీ కలర్ బెల్ట్స్ మరియు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ అధినేత బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో క్రీడ అనునది శారీరకంగా మానసికంగా పిల్లలకు, పెద్దలకు ఎంతో తోడ్పాటు అందిస్తు ఒదని ఈ విద్య నేర్చుకోవడం వల్ల సమాజంలో ఏ విపత్కర పరిస్థితిలోనైనా తనకు తాను రక్షించుకొనుటకై ఆత్మరక్షణ విద్యగా ఉపయోగపడుతుందని, మార్షల్ ఆర్ట్స్ లో ఒలంపిక్ లో ఉన్న ఏకైక విద్య తైక్వాండ అని అలాగే స్పోర్ట్స్ కోట లో ఉన్న ఏకైక మార్షల్ ఆర్ట్స్ విద్య తైక్వాండో.. కాబట్టి ఈ తైక్వాండో విద్యని అభ్యసించడం ద్వారా వచ్చే సర్టిఫికెట్స్ తో భవిష్యత్తులో ఉన్నత చదువులు , ఉన్నత ఉద్యోగాలు స్పోర్ట్స్ కోట ద్వారా పొందవచ్చని ఈ సందర్భంగా ఆయన ప్లేయర్స్ కి మరియు వారి తల్లిదండ్రులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ మైండ్స్ అధినేత మెట్పల్లి తైక్వాండో క్లబ్ ప్రెసిడెంట్ ఎండి యాసిన్ , మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్రెసిడెంట్ ఎలగందుల అజయ్, లైఫ్ కేర్ హాస్పిటల్ ఇన్చార్జి బింగి మనోహర్ , సాయి సిటీ కేబుల్ ఇన్చార్జి గుడ్ల సంజీవ్ , జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావు , తైక్వాండో ఇంటర్నేషనల్ ప్లేయర్ రాహుల్ లు విచ్చేసి బెల్టులు మరియు సర్టిఫికెట్లు పొందిన ప్లేయర్స్ ని అభినందించారని మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు నేషనల్ తైక్వాండో కోచ్ నేషనల్ రిఫరీ మాస్టర్ నావనంది రమేష్ తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్లు సాజిద్, అమిత్యా , తైక్వాండో ప్లేయర్స్ మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వడం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని అలాగే రాజీవ్ యో వికాస్ పథకం ద్వారా మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందట యువకుల యొక్క సిబిల్ స్కోర్ ను గోడలపై అతికించి వారికి ఎక్కడా కూడా లోన్లు రాకుండా మనోభావం దెబ్బతీస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అలాగే మండల కేంద్రంలో పలు గ్రామాలలో రైతుల అకస్మాత్కు మరణాలను అలాంటివారికి రైతు భరోసా వర్తించకపోవడం సిగ్గుచేటు అని గడిచిన ఈ నెలలో 6 గ్యారంటీలనుండి ఎలాంటి పథకం పూర్తిగా ప్రజల్లోకి చేరలేదు అలాగే కేవలం రానున్న స్థానిక ఎలక్షన్ల కోసమే ప్రజలను మభ్యపెడుతున్నారని రానున్న స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు .జగిత్యాల జిల్లా కార్యదర్శి ఎర్ర లక్షి ్మ బిజెపి మండల సీనియర్ నాయకులు కోరుట్ల రాములు బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు ,బూత్ అధ్యక్షులు ఇల్లెందుల మనోజ్, కుమార్ కొండబత్తిని రాజశేఖర్ పీట్ల సాయిరాం గంగవ్వ బిజెపి నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ఆదివారం శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నల్ల పోచమ్మ బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు మహిళలు ఉపవాసం ఉండి బోనం నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుల నడుమ అమ్మవారి మందిరానికి తీసుకెళ్లి అమ్మవారికీ నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో కుమ్మరి



## విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వారికి కలెక్టర్ పరామర్శ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ మెట్ పల్లి రోడ్డులో గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విద్యుత్ ప్రమాదం సంభవించింది. భారీ వినాయక విగ్రహాలను ఒక చోటి నుండి మరో చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాగడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది గాయపడగా వారిని హుటా హుటిన కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు. మరో ఇద్దరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందిన వెంటనే మృతదేహాలను, గాయపడిన వారిని కలెక్టర్ , జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, పరామర్శించారు బాధిత కుటుంబలకు ధైర్యం చెప్పారు మెరుగైన వైద్య. సహాయం చేయాలనీ అధికారులను ఆదేశించారు . ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటమని హామీ ఇచ్చారు

## భూ సమస్యల పరిష్కరానికై రెవెన్యూ సదస్సులు

మాడుగులపల్లి, జూన్ 14ప్రభాత వార్త:

మండలంలో, చివరి రోజైన సోమవారం నాడు, కల్వల పాలెం, గోపాల పురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నందున, ఆయా గ్రామాలకు చెందిన, రైతులు భూ సమస్యల పరిష్కారానికి, సదస్సులలో పాల్గొని, దరఖాస్తులు చేసుకోవాలని, గతం లో ధరణి పోర్టల్ ఉన్నప్పుడు, అనేక సమస్యలకు పరిస్కారం చూపలేదని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు.

## మెట్‌పల్లి వార్త



## తడి,పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇచ్చి పట్టణ అభివృద్ధికి సహకరించాలి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



తడి,పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో పట్టణంలోని 26 వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, గురించి ప్రజల అవగాహన చేయడమైనది ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మీ ఇంటి నుండి వచ్చే తడి, చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు చేసి, మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని తెలిపిపారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందని. పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని తెలపడం జరిగింది. హానికరమైన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని తెలిపినారు కావున పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి ఇచ్చుటకు ప్రజలందరూ సహకరించాలని కోరడం జరిగింది. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం దృశ్య ముందస్తుగా సీజనల్ వ్యాధుల గురించి అవగాహన చేయడం జరిగిందని తెలిపినారు ప్రజలందరూ ఇంటి నుంచి వెలువడే తడి చెత్త ద్వారా మీ ఇంటి లోపల హోమ్ కంపోస్టింగ్ తయారు చేస్తే అది ఎరువుగా మారి మీరు నాటిన మొక్కలకు వాడుకోవచ్చని తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,టిఎంసి సోమిడి శివ, ఎండి నిజాం,ఆర్పి పట్టణ సమైక్య సంఘం సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల నుండి దైవదర్శనాలకి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు శుక్రవారం రోజున జగిత్యాల నుండి వేములవాడ కొమురవెల్లి యాదాద్రి స్వర్ణ గిరి దేవస్థానములు దైవ దర్శనం కోసం తిరిగి అదే రోజు రాత్రి వరకు జగిత్యాలకు చేరుకొనును ఇట్టి బస్సు ఉదయం నాలుగున్నర గంటలకు జగిత్యాల నుండి బయలుదేరును ఒక ప్రయాణికుడికి 880.00 రూపాయలు. భక్తులు 30 మంది బృందంగా వచ్చినచో వారికి బస్సు కేటాయించబడును . మరియు ప్రయాణికులందరికీ జగిత్యాల డిపో నుండి వారు కోరుకున్న రూట్లో సూపర్ లగ్జరీ మరియు ఏసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఇవ్వబడును ఇట్టి అవకాశం జిల్లాలోని ప్రయాణికులు భక్తులంతా వినియోగించుకోగలరని కోరుచున్నాను ఇట్లు డిపో మేనేజర్ జగిత్యాల డిపో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 9014958854. 7382848338

# రాధా మాధవ్ షాపింగ్ మాల్ బంపర్ డ్రా విజేతలకు బహుమతులు



ప్రతిరోజు డ్రా నిర్వహించి మెగా బంపర్ డ్రా బహుమతులను అందజేశారు.

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

సిరిసిల్ల పట్టణంలోని రాధా మాధవ్ షాపింగ్ మాల్ వారి వార్షికోత్సవ సందర్భంగా వినియోగదారులకు బంపర్ డ్రా బహుమతులను ఆదివారం పద్మనాయక కళ్యాణ మండపంలో రాధా మాధవ్ యాజమాన్యం రాజూరి వాసుదేవరాయలు, వంశీ ఆధ్వర్యంలో గురు స్వామి రాచ విద్యాసాగర్ చేతుల మీదుగా బంపర్ డ్రా నిర్వహించారు . మెగా బంపర్ డ్రా ద్వారా ఏడుగురికి బహుమతులను అందజేశారు మొదటి బంపర్ డ్రాగ రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. రాధా మధు షాపింగ్ మాల్ లో కొనుగోలు చేసిన దుస్తులపై ప్రతి వినియోగదారుడికి ఒక కూపన్ అందజేసి

# బాధిత కుటుంబాల పరామర్శ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని దాచారం, వల్లంపట్ల గ్రామాలలో ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించారు. వల్లంపట్లలో సట్ట పర్శరాములు ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను, చిన్నారులను ఓదార్చి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. దాచారం గ్రామంలో బర్ల నర్సవ్వ అకస్మాత్తుగా చనిపోగా కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో బోయిని రంజిత్,కర్ల అరుణ్,పిట్టల అశ్విని,కర్ల తిరుపతి,మందాల నరేందర్,జంగిటి బాబు, కొండికొప్పుల కరుణాకర్, జంగిటి చింటు, నల్లగొండ దేవవ్వ,దండవేని రజినీకాంత్, పయ్యావుల నవీన్, కంచి మహేందర్,ఎల్లెంకి శ్రీనివాస్, పిండి శ్రీనివాస్ రెడ్డి, గోవరవేని శ్రీనివాస్,ఉప్పల జీవన్ రెడ్డి, పొన్నం కృష్ణ,బర్ల రాజయ్య, కట్కూరి ప్రభాకర్,గజ్జల బలలింగం, మాట్ల దేవయ్య, నల్లగొండ బాలయ్య, నల్లగొండ. వెంకటేష్ పాల్గొన్నారు.

# పత్తికుంటపల్లిలో పోచమ్మ బోనాలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



పిల్లా పాపలను సల్లంగా చూడు తల్లి అంటూ మండలంలోని పత్తికుంటపల్లిలో గ్రామస్తులు పోచమ్మ తల్లికి ఆదివారం పెద్ద ఎత్తున ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. డప్పు చప్పులతో ప్రతి గడప నుంచి మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని శివసత్తుల నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జుట్టు శేఖర్, వినోద్, మహేందర్, రమేష్, మధు, భాస్కర్, నరేష్, నవీన్, లక్ష్మణ్, సురేష్, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో అత్యవసర సేవలను అందించాలి

*బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త:*



ఎయిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర సేవలను అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండలంలోని బట్టుగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఐ మండల 3 మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ఎయిమ్స్ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, రోగులకు పరీక్షల పేరిట ఆలస్యం చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారని, ఆసుపత్రి మెయింటెనెన్స్ చేయడంలో ఇబ్బందులను తొలగించి వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మూసి నీటిని శుద్ధికరించి రైతాంగానికి మంచినీటినిఅందించాని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బునాది గాని ఫిలయిపల్లి కాలువలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మూసి కాలువలపై బ్రిడ్జిలను వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, సహాయ కార్యదర్శి సార కృష్ణ, నాయకులు కోరే సాయికుమార్, కోరే మంగమ్మ, కోరే అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*సూర్యాపేట టౌన్, జూన్ 15, ప్రభాతవార్త:*

998 1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. సిద్ధార్థ ఉన్నత పాఠశాల లో చదువుకున్న విద్యార్థులంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాత రోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి , పాదాభివందనాలు చేశారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ 26 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, కె సత్యనారాయణ, కుశలవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



జిల్లా సమీకృత కార్యాలయ భవనం (కలెక్టరేట్) లో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్య( కమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపి ారు. కావున ప్రజలు వివిధ సమస్యలపై వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా సోమవారం ప్రజావాణి కార్యక్రమం ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో విడత అడ్మిషన్ల ప్రారంభం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ మొదలైనట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని కోరారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి హెల్ప్ లైన్ సెంటర్లో పరిష్కారం పొందగలరని సూచించారు. కళాశాలలో దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని తెలిపారు.డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కొరకు మూడవ విడతలో భాగంగా జూన్ 13వ తేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని, చివరి తేదీ ఈ నెల 19న నిర్ధారించడం జరిగిందన్నారు. ఇక ఈనెల 30వ తేదీ నుండి మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

# ఘనంగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బర్త్డే వేడుకలు

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు,యువకులు కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడి అంతయ్య నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి రాజకీయంగా మరింత ఎదిగి ప్రజలకు సేవ చేయాలని యువకులు ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా అంతయ్య మాట్లాడుతూ 25 సంవత్సరాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని,రాజకీయాల్లో ముందుకు వెళ్తున్నానంటే మండల ప్రజల,తంగళ్ళపల్లి ప్రజానీకం ఆశీస్సులతో నిత్యం ప్రజలకు సేవ చేస్తున్నానని పేర్కొన్నారు.బర్త్డే విషెస్ తెలిపిన పార్టీ శ్రేణులకు,నాయకులకు,యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆసాని శ్రీకాంత్ రెడ్డి,మోతే మహేష్ యాదవ్,కడారి నవీన్ రెడ్డి,చందు,దోర్నాల నవీన్ రెడ్డి,పవన్ రెడ్డి,సాయి,ప్రణయ్,ప్రశాంత్,వేణు,శివ,గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు పరిష్కరించే దిశగా పని చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించేలా చర్యలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
పిసిసి అధ్యక్ష హోదాలో ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి నాడు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో టియూడబ్ల్యుజె ఐజెయుపెద్దపల్లి జిల్లా 3వ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా పూర్వ అధ్యక్షులు బుర్ర సంపత్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసున్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మాట్లాడడానికి యూనియన్ నాయకులతో కలిసి వెళ్దామనిఅన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలు విస్మరించిందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

- **జర్నలిస్టుల హక్కుల కోసం 70 ఏళ్లుగా పోరాడుతున్న ఏకైక సంఘం టియుడబ్ల్యూజె**

టియుడబ్ల్యుఐజెయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ జర్నలిస్టుల హక్కుల కోసం 70ఏళ్ల నుంచి సుధీర్ఘ కాలంగా పోరాడుతున్న ఏకైక సంఘం టియుడబ్ల్యుజె ,ఐజెయు అని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. పెద్దపల్లి మహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఇప్పించింది టియుడబ్ల్యుజె ఐజెయు సంఘమే నని గుర్తు చేశారు. దశల వారీగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించి పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. శాంతిమార్గంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రప్రభుత్వంపై ఉద్యమ పోరాటం తప్పదన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ మన హక్కుల సాధన కోసం చివరి అంకంగా పోరాటం చేయక తప్పదన్నారు. కలిసికట్టుగా ఉద్యమిస్తేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ మాట్లాడుతూ మన జర్నలిస్టు సంఘం కేవలం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే కాకుండా, ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై కూడా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు జర్నలిస్టులకు ఎన్నో సాధించామని, ఇంకా సాధించాల్సిన అనేక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్‌కుమార్ మాట్లాడుతూ తన పదవి కాలంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పని చేశానని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మాజీ కౌన్సిలర్ తూముల సుభాష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు వంశీ, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె శ్రీనివాస్, సామల హరికృష్ణ, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమోళి, నారాయణదాసు. అశోక్, టి యు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు మరెల్లి మల్లేష్, జాయింట్ సెక్రెటరీ గడ్డం రవీందర్, వీరమల్ల విద్యాసాగర్‌రావు, ఆకుల రమేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి
## శ్రీనుబాబుకు ఘన స్వాగతం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులై పెద్దపల్లికి వచ్చిన దుద్దిళ్ల శ్రీనుబాబుకు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు హైదరాబాద్ నుంచి కాటారం వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కమాన్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశిపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, అరెల్లి రామకృష్ణ, సంపత్ తదితరులున్నారు.

## ఖనిలో మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



మంత్రిగా నియమితులైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గోదావరి ఖని వద్ద రామగుండం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందుగా గోదావరిఖనిలోని రామగుండం మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మంత్రికి కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి, పూలమాలలు వేసి, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి కృషి చేస్తానని, రామగుండం అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని అన్నారు. మౌలిక వసతులు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా ఆరోగ్యా రంగంలో సరైన ప్రణాళిక అమలుతో ముందుకు పోతామని, ముఖ్యమంత్రిగా మార్గదర్శనంలో అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత, టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మాజీ కార్పొరేటర్ ఎండి. ముస్తాఫా, నాయకులు దాసరి ఉమాదేవి సాంబమూర్తి, మాలెం మధు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ యాజమాన్యం విధానాన్ని మార్చుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
క్యారెక్టర్ సర్టిఫికెట్ పేరుతో కాంట్రాక్టు కార్మికులను మానసిక ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని ఎన్టీపీసీ యాజమాన్యం మానుకోవాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జెఏసి నాయకులు మాట్లాడుతూ ఎన్టీపీసీ యాజమాన్యం గతంలో ఇచ్చినట్టుగా ఆరునెలల గేటుపాస్ ఇవ్వకుండా 14 రోజుల గేటు పాసులు జారీ చేస్తూ, స్థానిక ప్రజా ప్రతినిధుల వద్ద నుండి క్యారెక్టర్ సర్టిఫికెట్ తీసుకురావాలని, లేకుంటే 14 రోజుల గేటు పాస్ జారీ చేస్తామని కార్మికులను మనోధైర్యం కోల్పోయే విధంగా, ఇబ్బందులకు గురి చేసే విధానం మానుకొని, గత అగ్రిమెంట్ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా కార్మికులకు ఆరు నెలల గేటు పాసు జారీ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు ఎవరు కూడా యాజమాన్య బెదిరింపులకు భయపడి క్యారెక్టర్ సర్టిఫికెట్ తీసుకురావాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎన్టీపీసీ యాజమాన్యం గతంలో చేసుకున్న అగ్రిమెంట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, కొత్త విషయాలు తెరపైకి తెస్తూ, కార్మికులు మనోధైర్యం కోల్పోయే విధంగా మానసిక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్టీపీసీ యాజమాన్యం గత అగ్రిమెంట్‌ప్రకారం సీనియర్ కార్మికులకు, ఐటిఐ కార్మికులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, డిపెండెంట్ కార్మికులకు పూర్తి అలవెన్సులు చెల్లించాలని, 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికులను 65 సంవత్సరాల వరకు విధుల్లో కొనసాగించాలని, మెడికల్ టెస్టుల పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేయకుండా, ఎన్టీపీసీ ఆసుపత్రిలోనే కార్డియాలజిస్ట్ డాక్టర్‌ను నియమించి, స్థానికంగానే పరీక్షలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెఏసి నాయకులు నాంసాని శంకర్, చిలుక శంకర్, భూమల్లచందర్, ఇజ్జగిరి భూమయ్య, ఆర్. రాజమల్లయ్య, ఆర్. లక్ష్మణ్, డి. సత్యం, చింతల సత్యం, ఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆల్ ఇండియా కోల్ మైన్స్ అధికారుల సంఘం (సిఎంఓఎఐ) ఆధ్వర్యంలో ఆర్జీ 2 ఏరియాలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని ఏరియాల అధికారుల సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పిఆర్‌పి (పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే), అధికారుల ఇతర సమస్యలు, డిమాండ్లు, సంక్షేమం, చాలా కాలంగా పరిష్కారం కానీ సమస్యలపైన వివిధ స్థాయిలో చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాల కార్యాచరణ దిశగా చేపట్టాల్సిన కీలక అంశాలపై లోతుగా చర్చించారు. అధికారుల సంఘం ఆర్జీ 2 ఏరియా అధ్యక్షులు ఎం. రాముడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ కుమార్, సెక్రెటరీ సిహెచ్. రాజగోపాల్, అన్ని ఏరియాల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, అధికారులు పాల్గొన్నారు.

## వంద రోజుల కార్యాచరణ పనులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మంచి నీటి ఉపరితల జలాశయాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. భీముని పట్నంలోని ఉపరితల జలాశయంతోపాటు, జలాశయం ఆవరణలోని పరిసరాలను శుభ్రపరిచి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ డిఇఇ జమీల్ ప్రణాళికలో భాగంగా నగరంలోని మిగిలిన ఉపరితల జలాశయాలను కూడా శుభ్రపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజెఐజెయు జిల్లా ఉపాధ్యక్షులుగా ఆరెల్లి మల్లేష్, చంద్రమోహన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**
టియుడబ్ల్యూజెఐజెయు జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఆరెల్లి మల్లేష్, మంథనికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొమరోజు చంద్రమోహన్, అదేవిధంగా గోదావరిఖని పట్టణానికి జర్నలిస్ట్ గడ్డం (పతంగి) రవీందర్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల సీనియర్ పాత్రికేయులు అనుముల అనంతరెడ్డి, చెరుకు శంకర్, జెల్లీ శంకర్, బొంకూరి మధు, కుశనపెల్లి సహకుమార్, రాజ్ కుమార్‌తోపాటు పలువురు వర్షం వ్యక్తం చేశారు



# సేవా కార్యక్రమాల ద్వారానే ప్రజల్లో గుర్తింపు

**▶ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఆవో గావ్ చలో కార్యక్రమం లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకొని గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసమాజంలో వైద్యులు సేవాభావం గా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం అని వైద్యో నారాయణ హరి అని వైద్యుడు దైవం తో సమానంగా ప్రజలు భావిస్తారని దాదాపు 10 విభాగాల వారు వచ్చి ఉచిత పరీక్షలు చేయటం అభినందనీయం అన్నారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆద్వర్యం లో దేశంలో దాదాపు 7వేల గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారుఅన్ని రంగాలతో పాటు వైద్య రంగంలో అనేక మార్పులు వచ్చాయని వాటికి తగినట్టు వైద్యులు కూడా మారాల్సిన అవసరం ఉందని అన్నారుసేవా భావం తోనే ప్రజలలో గుర్తింపు లభిస్తుందనిజాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆదేశాల ప్రకారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు అంతర్గం గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామంలో ఏడాది పాటు ఉచిత వైద్య సేవలు అందించడం భేటీ బచావో గర్ల్ చైల్డ్ ఇలా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని వైరస్ ద్వారా వచ్చే అనేక వ్యాధుల పరీక్షలు నిర్వహించడం శస్త్ర చికిత్సలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నందున ప్రజలు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్






కోశాధికారి కోటగిరి సుధీర్ సీనియర్ వైద్యులు డాక్టర్ పద్మిని డాక్టర్ నాగరాజు వైద్యులు డా. రాజశేఖర్ డాక్టర్ స్వరూప, డాక్టర్ రజిత, డాక్టర్ విజయ్ డాక్టర్ గీతిక డాక్టర్ శ్రీధర్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ నవీన్, డాక్టర్ శ్రవణ్, డా పూర్ణచంద్ర,డా. సాయికిరణ్ డా.అర్జున్ డాక్టర్ ధీరజ్ నక్కల రవీందర్ రెడ్డి నోముల శేఖర్ నారాయణ శ్రీనివాస్ మల్లేశం కృష్ణ మూర్తి గ్రామనాయకులు ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా జమ్మికుంటలోని పాత అంబేద్కర్ చౌక్ వద్ద పెద్ద ఎత్తున కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, న్యాయవాది సదయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రధాత, బడుగు వర్గాల ఆశాజ్యోతి మల్లు బట్టి విక్రమార్గ జన్మదినం నిర్వహించడం సబ్బండ వర్గాలకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తనకు ఉన్న అపార అనుభవంతో ఆరు సంక్షేమ పథకాలతో పాటు ఇందిరిమ్మ ఇండ్లు, వ్యవసార రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం బట్టి విక్రమార్గ ఆలోచన విధానాలకు నిలువెత్తు దర్పణం అన్నారు. బట్టి విక్రమార్గ నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి, తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి ఆయన సేవలు మరిన్ని అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు సదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మహ్మద్ సజ్జు, మధన్‌రావు, గుండారపు సాయి, రాచపల్లి సాగర్, గోపి, సూర్య, తిరుపతిగౌడ్, రవీందర్, రామకృష్ణ, శ్రీనివాస్, మల్లయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు.. ప్రభుత్వం కసరత్తు..

**▶ మొదట ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు..**

**ఆ తర్వాతనే సర్పంచ్, మున్సిపాలిటీలు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల పరిధిలో స్థానిక సంస్థల కాల గడువు ముగిసిపోవడంతో ఎక్కడ చూసిన వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు కలలు కంటూ ఆశల పల్లకిలో ఊరేగుతున్నావారికి రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తొలకరి ఖరీఫ్ జల్లులుగా శుభావార్త ప్రకటించడంతో సామాజిక మాధ్యమాలలో స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు ఈ నెలఖారులోగా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సోమవారం క్యాబినేట్ సమావేశంలో చర్చించనున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ఉపందుకున్నాయి. పలు రాజకీయ పార్టీల నేతలు ఆశించినట్లుగా మొదట సర్పంచ్ ఎన్నికలు కాకుండా ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించి, ఆ తర్వాత సర్పంచ్‌స్థానాలకు, మున్సిపల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలని.. సమాయత్తం కావాలని అంతర్గతంగా సందేశాలు అందినట్లు తెలుస్తుంది. అటు



గ్రామపంచాయితీలు, ఇటు మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల పాలనలో ఆశించినంత అభివృద్ధి ముందుకు సాగక, స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి ఆనావాయితీగా వచ్చే నిదులు పంచాయితీల ఖాతాలో జమకాకపోవడంతో గ్రామపంచాయితీలు కరెంట్ బిల్లులు చెల్లించడానికే అరిగోస పడుతున్నట్లు గ్రామపంచాయితీల కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూలై మాసానికల్ల స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతే ఆగష్టు 15నాడు స్వాతంత్ర్యం దినోత్సవం నాడు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఎగురవేసే అదృష్టం వారికి కల్గుతుంది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటిచేసేందుకు ముందు చూపుగల ప్రజాప్రతినిధులు ఎన్నికల ఖర్చుల కోసం పొలం పొట్ర వేసవి కాలంలోనే అమ్ముకుని, నిధులు సమకూర్చుకున్నారు. మరికొంత మంది భూములు, ఇండ్లు, స్థిరాస్తులు తనాకా పెట్టి ఎన్నికల కోసం కల్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. ఎవరికి ఎవిధంగా ఆడ్డంకులు కల్గిన స్థానిక ఎన్నికలు నిర్వహించడానికే కట్టుబడి ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఖరీఫ్‌లో తొలకరి జల్లులు, అటు గ్రామాలలో ఎన్నికల ఉరుములు, మెరుపులు చోటుచేసుకోనున్నాయి.

# కరీంనగర్ వార్త

## వెల్దిలో.. పూర్వ విద్యార్థుల కలయిక

మానకొండూర్, ప్రభాతవార్త :



ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి, ఇక్కడే కలిసా ము.... చదువులమ్మ చెట్టు నీడలో అంటూ మండల పరిధిలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 200405 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంతో వారంతా చదువుకున్న బడిలో చేరుకొని ఒకరిని మరొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కష్ట సుఖాలను పంచుకున్నారు. చదువుకున్న రోజుల్లో పాఠశాలలోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. చదువులు చెప్పిన ఆనాటి గురువులకు స్వాగతం పలికి వారికి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరికీ అండగా ఉండాలని అనుకున్నారు. 20 ఏళ్ల అనంతరం ఆత్మీయ సమ్మేళనంతో అందరం ఒకే చోట కలుసుకోవడం పట్ల వారి ఆనందానికి హద్దు లేకుండా పోయింది. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేపడుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్, వేణుమాధవ్, కిషన్ రెడ్డి, పిటి కొమురయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

**▶కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**

వీణవంక, ప్రభాతవార్త:




క్రీడాకారులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో బిపిఎల్ టి-10 ఎస్-1 (బేతిగల్ ప్రీమియం లీగ్-1) క్రికెట్ టోర్నమెంట్ 18 జట్ల మధ్య జరుగగా ఆదివారం ముగింపు ఆట జరుగగా బేతిగల్, కోరపల్లి ల మధ్య జరుగగా కోరపల్లి జట్టు విన్నర్ గా నిలువగా, రన్నర్ గా బేతిగల్ జట్టు నిలిచింది. విన్నర్‌కు రూ. 12 వేలు, రన్నర్ కు స్పాన్సర్ గా కాంగ్రెస్ నేత మాసాడి చొక్కరావు ప్రైజ్ మనీ, బహుమతులు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ విన్నర్, రన్నర్ జట్టులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, గ్రామ అధ్యక్షుడు మడ్డి అనిల్, డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, దీక్షిత్, సీనియర్ నేతలు నల్ల కొండల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, చొప్పరి రాజయ్య, రాకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల బంద్‌కు..మావోయిస్టుల పిలుపు..

## భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశంలో భారతీయ జనాతా పార్టీ హిందూత్వ, ఫాసిస్టు కగార్ ఆపరేషన్ దాడులను ఖండిస్తూ ఈ నెల 20వ తేదిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు బంద్ పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ఆదివారం పత్రికలకు విడుదల చేసిన ఒక సుదీర్ఘ ప్రకటనలో పిలుపు నిచ్చారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..మావోయిస్టు పార్టీలో 45ఏళ్ల పాటు సుదీర్ఘ విప్లవోద్యమం అనుభవం కల్గిన రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రెడ్ టిఎల్ఎన్ఎస్ చలం అలియాస్ ఆనంద్, సుధాకర్, గౌతం 30ఏళ్లపాటు విప్లవోద్యమంలో అనుభవం కల్గిన నేత అతనితో పాటు మైలారపు ఆడేల్లు అలియాస్ భాస్కర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు ఏడుగురిని పాలక ప్రభుత్వాలు క్రూరంగా హత్య చేసిన దమనకాండను నిరసిస్తూ బంద్ పిలుపునిచ్చినట్లు జగన్ తన లేఖలో పేర్కొన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ హిందూత్వ, ఫాసిస్టు ప్రభుత్వం 2026 మార్చి 31నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని ఇప్పటికి పలుమార్లు ప్రకటించడం జరిగింది. 2024 జనవరి నుండి అపరేషన్ కగార్ పేరుతో దేశంలోను మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలన్నింటిలోను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తూ, ఎదురు కాల్పుల పేరుతో నరసంహారం కావిస్తుందని, ఆదివాసీలకు చెందిన అటవి సంపదన, ఖనిజ సంపదన కార్పోరేట్ శక్తులకు అందించే ఏకైక లక్ష్యంతో అటవి ప్రాంతాల్లోని ఆదివాసీలపై దమనకాండ కొనసాగిస్తూ, వారికి అండగా ఉండే మావోయిస్టు పార్టీపై వరుసగా దాడులు చేస్తూ, ఇప్పటికే 550మందికి పైగా మావోయిస్టులను హత్య చేసిందని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. మే నెల 21న మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరి కామ్రెడ్ నంబాల కేశవరావు అలియాస్ బస్వారాజ్‌లతో పాటు 27మంది మావోయిస్టులను పొట్టన పెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర








ప్రభుత్వాలు జూన్ 3 నుండి నేషనల్ అటవి ప్రాంతాన్ని చుట్టుముట్టి దాడిచేసి ఏడుగురు కామ్రెడ్స్‌ను హత్యచేసిందని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. జూన్ 3వ తేదినుండి 9వ తేది వరకు వారం రోజుల పాటు నేషనల్ పార్క్ ఏరియా అంతట పోలీస్ భద్రత బలగాలు వేల సంఖ్యలో దండకారణ్య చుట్టుముట్టి పెద్ద ఎత్తున జల్లెడ పట్టాయని అన్నపూర్ గుట్టలను జూన్ 4న భద్రత బలగాలు మోహరించి, చుట్టుముట్టి దాడికి పూను కున్నాయని, అదే 4వ తేది రాత్రి చిమ్మటి చీకటిలో దళానికి చెందిన కామ్రెడ్ రీట్రిట్ అవుతున్నప్పుడు దారి తప్పిన కామ్రెడ్ గౌతం దళం నుండి విడిపోయాడని, జూన్ 5న ఉదయం 9.10 గంటల ప్రాంతంలో ఒంటరిగా ఉన్న కామ్రెడ్ గౌతంను పోలీస్ బలగాలు చుట్టు ముట్టడంతో వారితో గౌతం పోరాడుతూ, అమరుడయ్యాడని జగన్ తన లేఖలో వివరించారు. కామ్రెడ్ గౌతం 2001 నుండి ఎవోబి స్పెషల్ జోన్ ఏర్పడినప్పుడు అక్కడికి బదిలీ అయి, సెక్రటెరియట్ మెంబర్‌గా, ఎవోబి కార్యదర్శిగా పార్టీకి సేవలందించాడని జగన్ పేర్కొన్నారు. 2009నుండి అమరుడయ్యేంత వరకు క్రాంతి పత్రికకు సంపాదికుడిగా, రాజకీయ గురువుగా సేవ లందించాడని జగన్ లేఖలో పేర్కొన్నాడు. జూన్ 6వ తేదిన పెద్ద కాంక్లేర్ గ్రామ సమీపంలో ఉన్న మరో దళంపై పోలీస్ బలగాలు దాడి చేసి నప్పుడు వారితో పోరాడుతూ, మైలారపు ఆడేల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడని జగన్ తన లేఖలో వివరించారు. భాస్కర్ ఉమ్మడి ఆదిలాబాద్ డివిజన్ కమిటీ (డివిసిఎం)గా పనిచేసాడని, 2015లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా బాద్యతలు స్వీకరించి, అప్పటి నుండి ఇప్పటి వరకు కొమురం భీం, మంచిర్యాల డివిజన్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరుడయ్యాడని జగన్ తన లేఖలో పేర్కొన్నాడు. జూన్ 6,7 తేదిలలో కామ్రెడ్ రైనీ నేషనల్ పార్క్ కమిటీ ఏరియా సభ్యురాలు అనారోగ్య కారణంగా ఇరుపగుట్ట గ్రామంలో నిరాయుదంగా ఉన్నప్పుడు పోలీసులు పట్టుకుని హింసించి హత్య చేసారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. మంచిర్యాల డివిజన్‌కు చెందిన సభ్యులు సంతోష్, రజని, నేషనల్ పార్క్ ఏరియా - 2 పిఎల్ సభ్యుడు కామ్రెడ్ లల్సూ కుడియం మహేష్‌లను పట్టుకుని కాల్చి చంపారని జగన్ తన లేఖలో వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపు వరుస దాడులు చేస్తూ, మావోయిస్టు పార్టీ నాయకత్వాన్ని చంపుతూ, మరోవైపు శాంతి చర్చల నాటకం ఆడుతుందని, గతంలో 2004లో చర్చల ప్రతినిధిగా వచ్చిన కామ్రెడ్ సుధాకర్‌ను ప్రభుత్వం హతమార్చిందని, ప్రభుత్వం చేస్తున్న బూటకపు చర్చల నాటాకాన్ని ఎండగడుతూ, కగార్ దాడులను వ్యతిరేకిస్తూ, ఈ నెల 20వ తేదిన ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో బంద్‌ను పాటించాలని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లీస్టును రీ చెక్ చేయాలి

## ఇచ్చిన వారికే ఇండ్ల ఇస్తే.. రాని వారికి ఎప్పుడు వస్తాయి.. జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని పేద, మధ్య తరగతి అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించడం, స్థలం ఉన్నవారికి కట్టుకోవడానికి 5లక్షలు ఇవ్వడం. ప్రభుత్వ సంకల్పబలం గొప్పదే. ప్రభుత్వాలు మారిన ఆనాడు లబ్ధిదారులుగా ఇండ్లు పొందినవారే.. ఇప్పుడు వచ్చిన లీస్టులలో మళ్లి వారే ఉన్నారని, నిజమైన గరిబోళ్లకు లీస్టుల్లో పేర్లు లేవని ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక లిస్టును కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక్కసారి రీచెక్ చేయాలని జెడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. ఆనాడు గతంలో తల్లిదండ్రులకు ఇండ్లు ఇచ్చినప్పుడు పెరిగి పెద్దయిన కొడుకు ఆ ఇంటిస్థలం అతనికే వర్తిస్తుంది. ఇప్పుడు మళ్లి కొడుకుకు ఒక ఇళ్లు, గ్రామాలలో ఖాళీస్థలంలో మరో ఇళ్లు కేటాయింపు వల్ల నిజమైన లబ్ధిదారులకు ఎన్నడు అవకాశం రాకుండా పోతుందని లీస్టులను పున: పరిశీలించాలని జెడిఎస్ నేత వాసు ఆందోళన వ్యక్తం చేసారు. ఇందిరానగర్-శాలపల్లి, జమ్మికుంట ప్రాంతంలోని పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్ ప్రాంతాలలో గతంలో చాలా మంది ప్రభుత్వ ద్వారా ఇండ్ల స్తలాలను పొంది ఉన్నారని, కొంత



మందికి సొంత స్థలాలు ఉండి, ఇండ్లను నిర్మించుకుని, ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఇందిరిమ్మ ఇండ్ల కేటాయింపులో తిరిగి లబ్ది పొందాలని చూస్తున్నారని గత ప్రభుత్వం నుండి లబ్ధిపొందిన వారే తిరిగి మళ్లి ఇందిరిమ్మ ఇండ్ల పట్టాలు పొంది, ప్రభుత్వంలోని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కారణంగా నిజమైన లబ్ధిదారులకు గడిచిన 20ఏళ్లలో ఎవరికి ఇండ్లు రాలేదని వాసు పేర్కొన్నారు. జమ్మికుంట ప్రాంతంలోని ఆటోనగర్‌లో ప్లాట్లు పొందిన వారు అయ్యప్ప టెంపుల్ సమీపాన తిరిగి ప్లాట్లు పొందారని వాసు ఆరోపించారు. జమ్మికుంట ఇందిరానగర్ భూ కేటాయింపులపై కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టి సారించి, ప్రభుత్వ ఖజనాకు గండిపడకుండా చూడాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకం అట్టడుగు వర్గాల నిజమైన లబ్ధిదారులకు దక్కేందుకు ప్రభుత్వం కృషి చేయాలని జెడిఎస్ నేత వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ప్రజలకు అండ సిపిఐ జెండా.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

*పెద్దవూర జనవరి 15 ప్రభాతవార్త*

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా సిపిఐ జెండా నిలబడి పోరాడుతుందని నల్లగొండ జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు.ఆదివారం పెద్దవూర మండలం పులిచర్ల గ్రామంలోని సిపిఐ పెద్దవూర మండల కార్యదర్శి గడ్డంపల్లి. భీక్షం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీపీఐ మండల మహాసభలో శాసన మండల సభ్యులు నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజా సమస్యలే అజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని, దున్నేవాడికి భూమి కావాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రొయ్య రాములు,శోభన్ బాబు,నాగర్జున,జయప్రకాశ్ రెడ్డి, విజయానంద్ రెడ్డి, సిపిఐ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా పరిధిలో ఆర్టీసీలో ఉద్యోగులుగా పనిచేసి, రిటైర్డ్ అయిన విశ్రాంతి ఉద్యోగులు వారి అపరిశకృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గోస్కుల ముత్యంరాజు అధ్యక్షతన ఆదివారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రిటైర్‌మెంట్ అయిన ఆర్టీసీ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. 2022 సంవత్సరం నుండి లీవ్‌లకు సంబంధించిన బకాయిల చెల్లింపు, 2017 ఏరియర్స్ పేస్కేల్‌లో రావల్సిన బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వలేదని, అట్టి బకాయిలను తక్షణమే ఆర్టీసీ యాజ మాన్యం విశ్రాంతి కార్మికులకు చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేసారు. అయ్యర్ పెన్షన్ డబ్బులు కట్టినవారికి ఇప్పటి వరకు సక్రమంగా అందడం లేదని, కొంత మంది కార్మికులు ఇప్పటి వరకు పెన్షన్ తీసుకోకుండానే చనిపోయారని వారి కుటుంబాల ఆర్థిక స్థితిగతులను పరిగణలోకి తీసుకుని, ఆర్టీసీ ఎండి తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేసింది. వృద్దులైన కార్మికులకు చేదోడు.. వాదోడుగా వ్యవ హరించాలని విజ్ఞప్తి చేసింది. ఆనారోగ్యానికి గురైన విశ్రాంతి ఉద్యోగులకు తక్షణమే వైద్యం అందించాలని వారికి ఆర్టీసీకి చెందిన తార్‌నాకలోని పెద్ద ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేసారు. ఆర్టీసీ కార్మికులకు పెన్షన్ లేకపోవడంతో అసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు.

**జూల్ 20న విశ్రాంతి కార్మికుల ఎన్నికలు**

వచ్చే నెల జూలై 20న విశ్రాంతి ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునటకు ఈ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు అధ్యక్షులు ముత్యంరాజు తెలిపారు. హుజురాబాద్ డివిజన్ ఏరియా రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు అందరూ వచ్చే నెల 20న హుజురాబాద్‌లో జరుగు ఎన్నికలకు భాగస్వాములు అయి వచ్చి, ఎన్నికల్లో ఓట్లు వేయవల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వేల్పుల ప్రభాకర్, వెంకట్రాజం, నర్సయ్య, రావుల రఘుపతి, బత్తిని సంజీవ్, నారయణ, రవీందర్, అపరాధ శ్రీను, ఆపరాధ రవీందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువత రక్తదానానికి ముందుకు రావాలి:

## మాజీ సిఎల్ పి నేత జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 14:** యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని మాజీ సి ఎల్ పి నేత కుందూరు రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీలోని శ్రీ సుమంగళి ఫంక్షన్ హాల్లో అమీర్ అలీ ఫౌండేషన్ అధ్యక్షులు అమీర్ అలీ ఆధ్వర్యంలో తలసేమియా, సికెల్ సెల్ అనీమియా వ్యాధి పిల్లల కోసం ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరాన్ని ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త, సినీహీరో సోనూసూద్ అనుచరులు కందకట్ల సిద్దురెడ్డితో కలిసి ప్రారంభించారు. సంపాదనను సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం అనేది గొప్పవిషయమని, నేటి యువతకు అమీర్ అలీ ఆదర్శనీయుడని అన్నారు. రక్తదానానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ హీరో ఇంద్రసేనా, జనయేత్రి సంస్థ చైర్మన్,డా. మునీర్ అహ్మద్ షరీఫ్ పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్, షేక్ అన్వరుద్దీన్, మహమ్మద్ బాబుద్దీన్, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులుం

(మొదటి పేజీ తరువాయి..)

**విద్యా హక్కు చట్టానికి తూట్లు...**

విద్యాహక్కు చట్టానికి ప్రైవేటు విద్యాసంస్థలు, కార్పొరేట్ పాఠశాలలు తూట్లు పొడుస్తున్నాయి. చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో డొనేషన్లు, ఫీజుల వసూళ్ల నియంత్రణ కు నియమనిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేసిన కమిటీ సమ్మతితోనే ఫీజులు వసూళ్లు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ ఇది ఏ పాఠశాలలోనూ అమలు కావడం లేదనేది జగమెరిగిన సత్యం. ఈ కమిటీ ఉంటే ఎలా పడితే అలా ఫీజులు, డొనేషన్లు వసూలు చేయ రాదనే ఉద్దేశంతో అసలు ఈ కమిటీ ఊసే కనిపించడం లేదు. నిర్దేశించిన డొనేషన్లు కచ్చితంగా తీసుకుంటూ తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టాలకు గురిచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పై విమర్శలు వస్తున్నాయి.

**యథేచ్ఛగా పుస్తకాలు, టై బెల్టుల విక్రయాలు..**

ప్రైవేటు విద్యాసంస్థలు తమ పాఠశాలలను బుక్ స్టోర్ కేంద్రాలుగా మార్చి తమ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కుల అమ్మకాలు జరుపుతున్నారు. ఏకంగా మరికొన్ని పాఠశాలలు అయితే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు టైబెల్టులు, డ్రెస్సులు, షూస్ కూడా విక్రయిస్తున్నారు. అధికారులకు విషయం పొక్కకుండా ఉండేందుకు తల్లిదండ్రుల వద్ద సంబంధిత పాఠ్య, నోట్ పుస్తకాలతో పాటు టైబెల్టులకు డబ్బులు తీసుకుని వారి ఇళ్లకు పార్శిల్ పంపిస్తున్నారు. మరి కొన్ని పాఠశాలలు బుక్ స్టోర్లను కేంద్రాలుగా చేసుకొని తమ పుస్తకాల అమ్మకం దందాను కొనసాగిస్తున్నాయి. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, ఇతర సామగ్రి అమ్మకాలు జరపకూడదు.

ఈ నిబంధనలు తమకు భారీ నష్టాన్ని మిగులుతాయని భావించిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులు కొత్త డ్రామాకు తెరలేపారు. తమ పాఠశాలలో విక్రయాలు జరిపితే అధికారులతో పాటు విద్యార్థి సంఘాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వారి దందాకు మధ్య వర్తులుగా బుక్ స్టోర్లను చేర్చుకొని తమ వ్యాపారాన్ని సాఫీగా సాగిస్తున్నారు.

అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు తమకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న దుకాణాల్లోనే పుస్తకాలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని హుకుం జారీ చేస్తున్నట్లు తెలిసింది. తాము సూచించిన దుకాణాల్లో కాకుండా వేరే దుకాణాల్లో పుస్తకాలు కొనుగోలు చేస్తే, అవి చెల్లుబాటు కావని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులు చెబుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

**నిలువు దోపిడీ చేస్తున్న పాఠశాలలు**

తమ పిల్లలకు ఉన్నతమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ఉన్నదానికి మించి అప్పులు చేసి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. దీంతో డొనేషన్లు, రక రకాల ఫీజులతో తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

*మహాముత్తారం, జూన్ 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో తిప్పనపల్లి శైలజ చక్రపాణి దంపతుల కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లక్కిరెడ్డి ప్రసాద్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మీర్జా సాలర్ బేగ్, గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పనపల్లి సురేందర్, గ్రామ యూత్ అధ్యక్షులు రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి సూర్యనారాయణని కలిసిన మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

*కాటారం, జూన్ 15, ప్రభాతవార్త*

ఇటీవలే కాటారం నూతన డీఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పలు సమస్యలను కాటారం డిఎస్పి సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.

## నేటి ర్యాలీని జయప్రదం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కాటారం**

**మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, జూన్ 15, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మొదటిసారి కాటారం మండలంకు విచ్చేయుచున్న సందర్భంగా గంగారం మూలమలుపు నుండి గారేపల్లి వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## మహదేవపూర్ లో తేనెటీగల దాడి

*మహదేవపూర్, జూన్ 15, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండల కేంద్రంలోని చిలుముల రామచంద్రం అనే రైతు తన కుటుంబ సభ్యులు సుమారు పదిమందితో కలిసి మామిడి తోట వద్ద ఎర్రమ్మ దేవతకు మొక్కు చెల్లించుకొని వంట కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. వెంటనే బంధువులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ప్రస్తుతానికి అందరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## సహాయనిధి పథకం సరళతరం చేయాలి

**- ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి**

**- నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**

**- 84 మంది లబ్దిదారులకు**

**రూ.32.25 లక్షల చెక్కులు అందజేత**

*కొత్తగూడెం, జూన్ 15 - ప్రభాతవార్త:*

అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్దిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505మందికి రూ.3.16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణీ కావాల్సి వుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాథమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవడంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చర్యలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

**- రక్తదానం చేసిన హస్తం నాయకులు**

*కొత్తగూడెం, జూన్ 15 - ప్రభాతవార్త:*



భద్రాద్రి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన ఘనంగా వేడుకలు జరిగాయి. కేక్ కట్, వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమంతో పాటు రక్తదానంతో సేవా కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులునిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-ప్రణాళిక మరియు విద్యుత్ శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బాల శౌరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు మరియు మాజీ కౌన్సిలర్లు రజాక్ మరియు కాసుల వెంకట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలను



ఘనంగా నిర్వహించారు అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందివిళిగి. జిల్లా అధ్యక్షుడు అడ్మినా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉర్దూ ఘర్ వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, పలువురు పార్టీ కార్యకర్తలు, యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. రక్తదాన శిబిరానికి స్థానిక ప్రజలు కూడా విశేషంగా స్పందించారు. ఈ సందర్భంగా బాల శౌరి మాట్లాడుతూ, "ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమాలతో ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలన్నదే మా లక్ష్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం సభ్యులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరిలో ప్రశంసను అందుకుంది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్ జేబీ శౌరి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, టౌన్ కన్వీనర్ మొహ్మద్ గౌస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గద్దం రాజశేఖర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నర్సింహారావు, కొత్తగూడెం టౌన్ యూత్ ఉపాధ్యక్షుడు ఎం.డి. ఉస్మాన్, రంజిత్ నాయుడు, షేక్. నాయిమ్, ఎస్ కె. కరీం, కొమురయ్య, దావూద్, మాజీ కౌన్సిలర్లు తంగేళ్ల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్, ఎండి రజాక్, కాసుల వెంకట్, నిసర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, ఆదరి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్క్రూటినైజింగ్ కమిటీ మెంబర్ గా సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ నియామకం

*కొత్తగూడెం లీగల్, జూన్ 15 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ స్క్రూటినైజింగ్ కమిటీ సభ్యుడిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు, సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ ను నియమిస్తు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు సభ్యులు గల ఈ కమిటీలో కృష్ణ తో పాటు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ యం.రాజేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమిటీ సభ్యులు గా ఉంటారు. నియమాకపు ఉత్తర్వులు అందుకున్న యర్రపాటి కృష్ణ మాట్లాడుతూ ఈ భాధ్యతలు ఇచ్చిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ యం.రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. యర్రపాటి కృష్ణ నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, న్యాయవాదులు జీయ ఉల్ హసన్, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, లక్కినేని దుర్గారావు, యెర్ర కామేష్, ఉప్పుశెట్టి సునీల్, దొడ్డ సామంత్, సంకుబాపన అనుదీప్, మారపాక రమేష్, వడ్లకొండ హరి, పగిడిపల్లి శ్రీకాంత్, షేక్ అంకుష్ పాషా, భరావత్ రాధ కృష్ణా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఈనెల 17న ఇందిరాపార్క్ లో మహాధర్నా

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**నల్గొండ టౌన్ జూన్ 15, ప్రభాత వార్త:** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టుల, ఆదివాసీలపై యుద్ధం చేస్తూ 541 మంది పైగా హత్య గావించిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని, యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న హైదరా బాదులో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ను నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని చట్టాలకు తిలోదకాలిస్తూ ఆదివాసిలు మావోయిస్టులపై హత్యా కాండ కొనసాగిస్తూ నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు. విదేశీ బహుళజాతి కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్పచెప్పుటకు కుట్ర పన్నుతూ ఆదివాసీలపై మావోయిస్టులపై హింసకు పాల్పడుతుందని అన్నారు. మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావును చంపిన మరుసటి రోజున రెండున్నర వేల ఎకరాల భూములను, చెట్లను ఆదానికి అప్పజెప్పడంలోనే ఈ దేశ ప్రజలకు అర్థమైందని అన్నారు. ఆదివాసీలకు గిరిజనులకు ఉన్నటు వంటి చట్టబద్ధ హక్కులైన 1 /70 పిసా చట్టం, అటవి సంరక్షణ చట్టాలు కాలరాస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, ఈ దేశ ప్రజలను చంపుకు తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే యుద్ధాన్ని నిలిపివేసి ఆదివాసీలు, మావో యిస్టులతో శాంతి చర్చలు జరపాలని రాజ్యాంగ బద్ధమైన చట్టబద్ధమైన నిబంధనలు మోడీ ప్రభుత్వం అనుసరించేటట్లుగా ఒత్తిడి తీసుకు రావడానికి మావోయిస్టులతో శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగిరావాలని ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యా వంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు గౌడ్, బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, ఎరుకల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మానిపాటి బిక్షం, రైతాంగ ప్రతిఘటన వేదిక కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి, టీజేఏసీ కన్వీనర్ తోట నరసింహా చారి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బొంగురాల నరసింహ, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బివి చారి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జనార్దన్ గౌడ్, మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కల్లూరు అయోధ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# లక్షలు వెచ్చించారు... లక్షణంగా మారిచారు..



దుర్గంధం వెదజల్లుతున్న డంపింగ్ యార్డ్... మత్స్యకారుల అవస్థలు...

**డిండి, జూన్ 15, ప్రభాతవార్త** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డ్ లు నేడు ఆలనా పాలనా లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే డిండి మండల కేంద్రంలోని స్మశాన వాటికకు వెళ్లేదారిలో డిండి ప్రాజెక్టు పక్కనేవున్న డంపింగ్ యార్డ్ దుర్గంధం వెదజల్లుతోంది. వాస్తవానికి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్మించి తడి పొడి చెత్తను వేరు చేయడమే లక్ష్యంగా ఈ డంపింగ్ యార్డ్ నిర్మించారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఓడిపోవడంతో నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ లను పట్టించుకోవడం లేదు. దీంతో అక్కడ గ్రామంలోని చెత్తనంతా పడవేయడంతో పందుల స్వైరవిహారంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో చేపలు పట్టేందుకు వెళ్లే మత్స్య కారులు, అక్కడి రైతులు ఈ వాసనను భరించలేక పోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి మార్చి మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పంచాయితీ కార్యదర్శి వివరణ..**

గతంలో స్థల కేటాయింపు చేసి డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్త సేకరణ డంపు చేస్తున్నామని, అది అప్పటినుంచి ఇప్పటివరకు అలాగే కొనసాగుతుందన్నారు. ఎక్కడికైనా మార్చాలన్న స్థలం లేనందువల్ల అక్కడే కొనసాగు తోందని పంచాయతీ కార్యదర్శి వివరించారు.

**తక్షణమే మార్చాలి**

**ఎదురు కృష్ణయ్య, డిండి గ్రామస్తుడు**



డంపింగ్ యార్డ్ పక్కనే పందుల దొడ్డి ఉన్నదని, అక్కడి దుర్వాసన తట్టుకోలేక పోతున్నామని తక్షణమే అధికారులు పట్టించుకుని డంపింగ్ యార్డ్ ను అక్కడి నుంచి మార్చాలని గ్రామానికి చెందిన ఎదురు కృష్ణయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**మత్స్యకారుల అవస్థలు వర్ణనాతీతం...**

**కామాటి సత్యం, మత్స్యకారుడు**



ప్రాజెక్టులో కి వెళ్లేందు కు మత్స్య కారులు డంపింగ్ యార్డ్ నుంచి వెళ్లాల్సిందేనని, కానీ అక్కడ వెదజల్లుతున్న దుర్గంధం, పందుల స్వైరవిహారంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిండి పట్టణానికి చెందిన కామాటి సత్యం అనే మత్స్యకారుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడ పేరుకే డంపింగ్ యార్డ్ అన్నట్టుగా మారిపోయిందని, గ్రామ పంచాయతీ నుంచి గ్రామంలో సేకరించినటువంటి చెత్తను పక్కనే గుంతలో పడవేయడంతో పక్కనే ఉన్న పందుల దొడ్డి నుంచి పందులు స్వైర విహారం చేస్తున్నాయని, స్మశాన వాటికకు వెళ్లే ప్రజలు మత్స్యకారులు వాసన తట్టుకోలేనంతగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని చెత్త డంపింగ్ను అక్కడి నుంచి తొలగిస్తే బాగుంటుందన్నారు.

# డంపింగ్ యార్డ్ లో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మంటలు

సమీప గ్రామాల్లో దట్టంగా కమ్ముకున్న పొగ

**నల్గొండ రూరల్ మండలం జూన్ 15, ప్రభాతవార్త:** నల్గొండ మండలం చందనపల్లి గ్రామ సమీపంలోని డంపింగ్ యార్డ్ లో ఆదివారం సాయంత్రం భారీగా మంటలు చెలరేగడంతో సమీప గ్రామాల్లో దట్టంగా పొగ కమ్ముకొని స్థానిక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డ్ లో సాయంత్రం, రాత్రి వేళల్లో మంటలు పెట్టడంతో సమీప గ్రామాలైన చందనపల్లి, ఖాజీ రామారం, శేషమ్మ గూడెం, తానేదారుపల్లి గ్రామ పంచాయతీ లో శ్వాసకోశ, వాంతులు, జ్వరం తల తిరుగుడు రోగాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ, బూడిద వలన నీరు, గాలి కలుషితమవుతుందని, పంటలపై ప్రభావం చూపి దిగుబడి తగ్గుతుందని, పక్కన మంచినీటి రిజర్వాయర్ ఉదయ సముద్రం నీరు బూడిదతో కలుషితమవుతుందని స్థానికులు తెలిపారు. సంబంధిత మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు డంపింగ్ యార్డ్ నుండి పొగరాకుండా నివారించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని అవసరమైతే మంచినీటి రిజర్వాయర్ పక్కనున్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని వేడుకుంటున్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజేఐ పోరాటం

*నల్గొండ టౌన్ జూన్ 15, ప్రభాతవార్త:*



పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన యూనియన్ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న అక్రిడేషన్ లను వెంటనే ఇచ్చే విధివిధా నాలను ప్రకటించి అర్హులైన వారందరికీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులు సంక్షేమంలో భాగంగా అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు, ఆసుపత్రిలో ఉచిత చికిత్స తదితర అంశాలతో పాటు పాత్రికేయుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైలు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని టోల్ చార్జీలు మినహాయింపు ఇవ్వాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. తమ వృత్తిలో భాగంగా జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉంటే సమాజంలో వారి పట్ల గౌరవం పెరుగుతుందని దేశ హితం కోసం పనిచేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని దేశంలో అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని వారన్నారు. అనంతరం డబ్ల్యూజేఐ నల్గొండ జిల్లా అడ్ హాక్ కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ దేశాయ్ లు ప్రకటించారు. కన్వీనర్ గా గుంటి రామకృష్ణ, కో కన్వీనర్లుగా పాశం అశోక్ రెడ్డి, కట్ట రాంబాబు, భూపతి రాజు, ముచ్చర్ల విజయ్ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనగాం సురేష్, అల్లి మల్లికార్జున్, ముచ్చర్ల శ్రీనివాస్, రవీందర్, అంబటి తిరుమలేష్, తోగోటి రమేష్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కత్తుల యాదగిరి, టి. యాదయ్య, కత్తుల హరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీడియో కాన్ఫరెన్స్

*కట్టంగూర్, జూన్ 15, ప్రభాతవార్త*

మండలంలోని కట్టంగూర్, ఐటి పాముల, పామన్ గుండ్ల గ్రామాలలోని రైతు వేదికలలో నేడు జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారి వై.గిరి ప్రసాద్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు అందులో మండలంలో మూడు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమంలో మండల రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన సూచించారు.

## నేడు డిండిలో వీడియో కాన్ఫరెన్స్

*డిండి, జూన్ 15, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన డిండిలోని రైతు వేదికలలో నేడు జరిగే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో మాట్లాడుతారని మండల వ్యవసాయ అధికారిణి రెహనా, ఏఈవోలు పరమేశ్వరి, విజయ తెలిపారు. ఈమేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు అందులో మండలంలో మూడు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉన్నదని, ఈ కార్యక్రమంలో మండల రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని వారు సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం

**తిప్పర్తి జూన్ 15 ప్రభాత వార్త** తిప్పర్తి మండల కేంద్రంలోనీ వివిధ కాలనీలో ఎస్సీ కాలనీ, తిప్పలమ్మ గూడెం, సైదిబవిగూడెం, చిన్నాయిగూడెం, నూకలవారి గూడెం, మాజిద్ బజార్, రామా లయం విధి కాలనీ లలో యువజన కాంగ్రెస్ తిప్పర్తి మండల అధ్యక్షులు బద్దం సుధీర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హౌసింగ్ తిని జ్యోతి రెడ్డి , గ్రామపంచాయితీ సెక్రటరీ నరసింహ స్వామి గార్లతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కగార్ ఆపరేషన్

**పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే**
**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
**ఘనంగా సిపిఐ భూపాలపల్లి పట్టణ 18 వ మహాసభలు**

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*





దేశంలో కమ్యూనిస్టులను లేకుండా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ చేపట్టిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ భూపాలపల్లి పట్టణ మహాసభ ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాసభ ప్రాంగణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సుభాష్ కాలనీలోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో జరిగిన మహాసభకు సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ అద్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్రం ఎంతో మందిని పాశవికంగా హత్య చేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశంలోని సహజ వనరులను కట్టబెట్టేందుకు, అడవులను వారికి అప్పగించేందుకు మావోయిస్టులను లేకుండా చేసేందుకే ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒకవైపున మావోయిస్టులు తాము చర్చలకు సిద్ధం అని ప్రకటించినా, లొంగిపోతున్నా వారిని చంపడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి మావోయిస్టులను దేశంలో లేకుండా చేస్తామని చెప్పడం ఫ్యూడల్, ఫాసిజం, హంతకుల మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలకు జరపాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మరోవైపు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేసి నిర్వీర్యం చేయడం కోసం కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారాధత్తం చేస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు వంతపాడుతూ పేదల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు వేలకోట్ల రూపాయల రాయితీ కల్పించి పేదల పై మాత్రం పెనుభారాలు మోపుతున్నారని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో ప్రధాని మోడీ పావుగా మారాడాని, అమెరికాలో మన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా మోడీ మాట్లాడడం లేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని ప్రజలు మళ్లీ కాంగ్రెస్ అధికారం ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని, కాళేశ్వరం వల్ల ఉమ్మడి వరంగల్ భూపాలపల్లి జిల్లాలకు ఒక్క ఎకరానికి నీరు అందలేదని అన్నారు. ఎప్పటికైనా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, భవిష్యత్తులో ప్రజల పక్షాన మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. !!!

**భూపాలపల్లి మున్సిపాలిటీపై ఎర్రజెండా ఎగరేద్దాం**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భూపాలపల్లి మున్సిపాలిటీ పై ఎర్రజెండాను ఎగరవేద్దామని సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగు తుందని అన్నారు. నూతన కమిటీ నిర్ణయాలను అమలు చేసే దిశగా పనిచే యాలని కోరారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానించారు. మీరు చేయబోయే ప్రతి పోరాటం లో రాష్ట్ర, జిల్లా పార్టీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ మహా సభల్లో సిపిఐ కౌన్సిల్ సభ్యులు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, మాతంగి రామ్ చందర్, కొరిమి సుగుణ, మాజీ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి ్మ చంద్రమోళి, ఆసిఫ్ పాషా, తాళ్ల పోషం నేరెళ్ల జోసెఫ్ తో పాటు 250 మంది డెలిగేట్స్ పాల్గొన్నారు.



# మృత కుటుంబానికి ఆర్థిక సాయం

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఆదర్శ పద్మశాలి సహకార సంఘం సుభాష్ కాలనీ ఆధ్వర్యంలో మృతి చెందిన గుండు శంకరయ్య కుటుంబానికి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. సహకార సంఘం అధ్యక్షులు కొండ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం మృత కుటుంబానికి పదివేల నగదును ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవాధ్యక్షులు గోరంటల విక్రమ్ సేన, ఉపాధ్యక్షులు చీకటి తిరుపతి తదితరులు అందజేశారు.

# ఐఎన్‌టియుసి బలోపేతంకు కృషి చేయాలి

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*




ఐఎన్ టి యు సి యూనియన్ కార్యాలయంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ యువజన విభాగం అధ్యక్షుడు అరుముల్ల రాజు ఆధ్వర్యంలో యూత్ వింగ్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఐ ఎన్ టి యు సి యూత్ వింగ్ జనరల్ బాడీ సమావేశనికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బే తెల్లి మధుకర్ రెడ్డి , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ యువజన విభాగం అధ్యక్షుడు అరుముల్ల రాజు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా లో ఉన్న యువ కార్మికులను ఏకం చేసి వచ్చే యూనియన్ ఎన్నికలలో మళ్ళీ ఐ ఎన్ టి యు సి జండా ఎగురావేసే విధంగా యూత్ వింగ్ పనిచేస్తుంది అని అన్నారు. ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో యూనియన్ బలోపేతం కొరకు యూత్ వింగ్ కృషి చేయాలనీ పిలుపినిచ్చారు..సింగరేణి పరిరక్షణ కొరకు, సింగరేణి కార్మికుల భవిష్యత్తు కొరకు ఐఎన్టియుసి ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అందులో భాగంగానే డిపెండెంట్ ఉద్యోగుల వయసును 35 నుండి 40 సంవత్సరాలకు పెంచడం హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం, కోటి యాభై లక్షల రూపాయల ప్రమాద బీమాను వర్తింపజేయడం, కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇప్పించడం, కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల ప్రమాద బీమాను వర్తింపజేయడం, సొంతింటి కలను నెరవేర్చడం పేర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయడం ఐఎన్టియుసి ఒక బాధ్యతగా భావిస్తుందని ఈ కలను నిజం చేసే బాధ్యతను ఐఎన్టియుసి తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి నవీన్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శనిగరపు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ లు పొనగంటి కృష్ణ, గట్టు రాజు, చిరుత లక్ష్మీ ్మనారాయణ, కేటీకే 1ఇంక్లైన్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బి శ్రీనివాస్ , నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, సురుమిళ్ల శ్రీనివాస్, రాంచందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న భూపాలపల్లికి డిప్యూటీ సీఎం

*భూపాలపల్లి, జూన్ 15, ప్రభాతవార్త*



ఈనెల 17 మంగళవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈరోజు ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మంగళవారం రోజున ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.200 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరునగర్ 8 ఇంక్లైన్ రోడ్డులో చర్చి ఎదురుగా ఉన్నటువంటి మైదానంలో మంజూరునగం ‍(భూపాలపల్లి), ధర్మరావుపేట(గణపురం మండలం), నవాబుపేట(చిట్యాల మండలం) గ్రామాలల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెన్కో లో సింగరేణి మరియు జెన్కో అధికారులతో వేరువేరుగా నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మొరంచపల్లి గ్రామం నుండి మంజూరునగర్ లోని సభావేదిక వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. !!!మంజూరునగర్ లోని సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం అనంతరం మంజూరునగర్ లోని సభా ప్రాంగాణాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి, జెన్కో, పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# మోడీ నాయకత్వం దేశానికి గర్వకారణం

**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త:**

దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంకల్పాలు, సాధించిన విజయాలు ప్రతి భారతీయునికి గర్వకారణమని పేర్కొన్నారు బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి .భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు బీజేపీ నార్కెట్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు.

# ఓదెల మల్లన్నను దర్శించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**ఓదెల, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గనుల , కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు చేశారు ఆలయానికి వచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామిని ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేసినారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్, పెద్దపల్లి మార్కెట్



మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు . ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని ఈ ప్రాంత ప్రజలకు సేవచేస్తూ ముందుకు సాగుతా మని అన్నారు. శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తాను తన కుమారుడు ఎంపీ వంశీకృష్ణ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుగుండేటి ఐలయ్యయాదవ్, మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, అల్లం సతీష్, పచ్చి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతిని ధి గోశిక రాజేశం, నోముల మాధవరెడ్డి, బండి సది, శ్రీధర్, స్టేలిన్, భిక్షపతి, ఎర్రయ్య, రవీందర్, అజ్జు, శంకర్ , శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి

**ఓదెల ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర ఆదివారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఎక్కువ ఉంది. స్వామివారి దర్శనానికి క్యూ లైన్ లలో భక్తులు బారులు తీరినారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు. ఓదెల మండల యాదవ సంఘం అధ్యక్షులు కావటి రాజు స్వామివారికి కోడేను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినారు.

## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు రూ.10 వేల ఆర్థిక భరోసా

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ తిరుమల్ నగర్‌కు చెందిన తాడురి శ్రీనివాస్ గౌడ్ చిన్న వయసులోనే అనారోగ్యంతో మరణించాడు. కుటుంబ పెద్ద మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న వారి పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డికి రూ.10 వేల ఆర్థిక సాయంని అందించారు. ఫౌండేషన్ ఇన్‌ఛార్జి సిగిరి రాము ఆధ్వర్యంలో ఆదివారం మృతుని ఇంటికి ఫౌండేషన్ సభ్యులు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, తిరుమల్, ప్రవీణ్, 42వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎర్రోజు కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొట్ల పోశం, యాదగిరి, బాలరాజు, సురేష్, రవి తదితరులున్నారు.

## శీను బాబు కు ఘన స్వాగతం

**మంథని ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై తొలిసారిగా ఆదివారం మంథని నియోజకవర్గం కేంద్రానికి వచ్చిన దుద్దిల్ల శ్రీను బాబు కు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గ ప్రారంభం నుండి అడుగడుగునా శ్రీను బాబు కు కార్యకర్తలు, అభిమానులు పూల మాలలు వేసి స్వాగతం పలికారు. మంథని పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తా లో బారి గజమాల క్రేన్ సహాయం తో వేసారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వటం పట్ల అయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తనకు ఈ పదవి రావడం కోసం సహకరించిన టి పి సి సి అధ్యక్షుడికి, ముఖ్యమంత్రి కి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లకు శ్రీను బాబు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మంథని నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నీ మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుల తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు .

## అక్రమ మట్టి దందాను అధికారులు అరికట్టాలి

**సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి**

**ఓదెల, ప్రభాతవార్త:**




ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ మండలంలోని కొలనూర్, ఇందుర్తి గ్రామాల చెరువుల నుండి అనుమతుల పేరుతో ఇటుక బట్టి యజమానులు టిప్పర్లతో తలిస్తున్న మట్టిపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఉండాలని కోడం స్వామి పేర్కొన్నారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి మాట్లాడుతూ ఓదెల మండలంలోని కొలనూర్ ,ఇందుర్తి గ్రామాల చెరువుల నుండి ఇటుక బట్టి యజమానులు పర్మిషన్ల పేరుతో మట్టిని టిప్పర్ల ద్వారా అధిక లోడుతో తరలిస్తున్నారు దీనిని అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమేనని కానీ వారు వారి కార్యాలయంలోనే నిమగ్నమై తరలింపు దారులకు పరోక్షంగా సహకరిస్తున్న తీరు చర్యకు దారితీస్తుంది నిబంధనల కాపీలతో చెప్పిన విధంగా మట్టి తరలింపులో అక్కడే ఉండి షిఫ్టుల విధానంలో పర్యవేక్షించవలసిన అధికారులు ఉండకపోవడం మట్టిని ఒక క్రమ పద్ధతిలో తీయకపోవడం వే బిల్లు తో మట్టి తరలింపు వాహనాల నెంబర్లను తనిఖీ చేయకపోవడం అలాగే 20 మెట్రిక్ టన్నుల కంటే అదనంగా తరలిస్తున్నారని ఉదయం 6 గంటలకు ముందు నుండి సాయంత్రం ఐదు గంటల తర్వాత కూడా మట్టి తరలింపు అధిక లోడుతో తలిస్తున్నారని దీనికి సంబంధిత అధికారుల సహకారంతో ఇటుక బట్టి యజమానులు ప్రభుత్వం కన్నుగట్టి ప్రభుత్వానికి గండికోడుతున్నారని అదేవిధంగా రోడ్ల పైన మట్టి టిప్పర్లు వేగంగా పోవడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయని పర్మిషన్ ప్రకారం కాకుండా అక్రమ తరలింపులను వెంటనే అధికారులు అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి డిమాండ్ చేశారు.

## చైతన్యపురి కాలనీలో వైద్య శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



చైతన్యపురి కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోహిణి ఫౌండేషన్, ఎన్టీపీసీ సిఎస్ఆర్ సిడి వారి సహకారంతో గురువారం వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సంపత్ రెడ్డి, డాక్టర్ నిధిన్, డాక్టర్ వంశీ, డాక్టర్ అరుణ్, డాక్టర్ ధనుంజయ్, మొత్తం 6గురితో కూడిన వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. 250 నుంచి 280 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

# మంథని వార్త

## నేడు రైతు భరోసా విడుదల

**ఏడిఏ అంజని మిశ్రా**

**మంథని, ప్రభాతవార్త:**



రైతులకు పెట్టుబడి సాయం గా రైతు భరోసా విడుదల కార్యక్రమం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరి నుండి ప్రత్యక్ష ప్రసారం సోమవారం ఉంటుందని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజని మిశ్ర ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుభరోసా కి సంబంధించిన విధివిధానాలు ప్రత్యక్షప్రసారం కార్యక్రమంలో వివరిస్తారని, అందుబాటులో ఉన్న రైతులందరూ తమతమ దగ్గరలో గల రైతు వేదికల వద్ద మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం వీక్షించగలరని ఆమె సూచించారు. రైతుభరోసా దరఖాస్తు చేయని రైతులు కొత్త పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారికి నెల 20 లోపు సమర్పించగలరని ఆమె తెలిపారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు ఘన స్వాగతం


**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియామకమైన మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబుకు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా స్వాగతం పలికి బాణసంచా పేల్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై భారీ కాన్వాయ్ తో మంథనికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యం లోని సుల్తానాబాద్ లో ఆపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి మంత్రి శ్రీధర్ బాబు అన్న ఆదేశాల మేరకు పని చేస్తానని పేర్కొన్నాను. నాకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచి అంతటి పుష్పలత, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, దామోదర్ రావు, రాజయ్య, రఫీక్, నీలయ్య, తిరుమల, పల్ల సురేష్, మోబెన్, ఫారూఖ్, అంతటి లక్ష్మణ్, నన్ను తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శీను బాబు కు ఘన సన్మానం

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండల నాయకులు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శీను బాబు టి పి సి సి జనరల్ సెక్రటరీగా నియమితులై మొదటిసారిగా పెద్దపల్లి కి వచ్చిన సందర్భంగా ఎన్ఎస్ఈఐ జిల్లా నాయకులు మార్క సతీష్ గౌడ్ అదేవిధంగా రాచర్ల నవీన్ కుమార్, గోశిక గణేష్ లు టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులై మొదటిసారి జిల్లా కేంద్రానికి వచ్చిన దుద్దిల్ల శీను బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించినారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఘన స్వాగతం

ముత్తారం, ప్రభాతవార్త.



టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులై మంథని నియోజక వర్గానికి వస్తున్న సందర్భంగా శ్రీనుబాబుకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ శాలువా కప్పి, పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్, నాయకులు గాదం శ్రీనివాస్, లక్ష్మణ్, కోల విజయ్ గౌడ్, శివ కుమార్ తదితరులున్నారు.

## నేడు మూడు రైతు వేదికల్లో సిఎం ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం


◆ ముత్తారం మండల వ్యవసాయాధికారిని మౌనిక

ముత్తారం, ప్రభాతవార్త:

వానాకాలం పెట్టుబడి సాయం రైతు భరోసా ప్రారంభోత్సవం సందర్భంగా నేడు ముత్తారం మండలంలోని మూడు రైతు వేదికల్లో సిఎం ప్రసంగ ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని మండల వ్యవసాయాధికారిని మౌనిక తెలిపారు. ముత్తారం, మైదంబండ, ఖమ్మంపల్లి రైతు వేదికల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం 3గంటల ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించాలని సూచించారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి ,ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు గోదావరి స్నానం ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం తో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## ముఖ్యమంత్రి సందేశాన్ని విజయవంతం చేయాలి

తిరుమలగిరి జూన్ 15 ప్రభాతవార్త.

నేడు మధ్యాహ్నం మూడు గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు వేదికలకు మూడవ ఫేస్ కింద ఏర్పాటు అయినటువంటి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ప్రారంభోత్సవంతోపాటు 2025 వ సంవత్సరం వానాకాలం రైతు భరోసా విడుదలకు రేపు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమమును వీక్షి ంచుటకు 1.తొండ రైతు వేదిక మరియు ( గౌరవ మండల తాసిల్దార్ హరి ప్రసాద్ నోడల్ ఆఫీసర్ గా ఈ రైతు వేదిక కు ఉంటారు)2.మామిడాల రైతు వేదిక నందు (మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు నోడల్ ఆఫీసర్ గా ఈ రైతు వేదికకు ఉంటారు)వీక్షి ంచుటకు ఏర్పాట్లు చేయడమైనది. కావున రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయగలరని వారు కోరారు. 2025 వానాకాలం కు సంబంధించినటువంటి రైతు భరోసా కు చివరి తేదీ 20 జూన్ 2025 కావున రైతులందరూ వెంటనే కొత్త పట్టాదర్ బుక్కు వచ్చినవారు మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించి ఆన్లైన్ చేయించుకోవాల్సిందిగా కోరుతున్నాను అట్లనే రైతు బీమాకు కూడా అప్లై చేసుకోవాలని ఆయన కోరారు ఇట్టి అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం

## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

◆ ఆర్డీవో పి.మధుసూదన్

◆ ఘనంగా 14 వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జగిత్యాల డివిజన్ రెవెన్యూ అధికారి పులి మధుసూదన్ గౌడ్ అన్నారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 14 వ ప్రపంచ వయో వృద్ధులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 26 మంది విశిష్ట వయో వృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతుర్లను,ఆరుగురు ఉత్తమ కుమారులను,ఆరుగురు ఉత్తమ కోడళ్ల ను ఆర్డీవో సన్మానించారు.అనంతరం ఆర్డీవో పి.మధు సూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామన్నారు.తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టం పై అవగాహన సదస్సులు,కౌన్సిలింగ్ లు నిర్వహిస్తుండడం ను అభినందించారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ చట్టం ఉన్నా వయోవృద్ధుల పై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు 2016 లో రాష్ట్రంలో రిటైర్డ్ ఉన్నత అధికారి పి.నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల్లో ఏర్పాటు అయిన తమ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ వయోధికుల సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం ప్రభుత్వం గుర్తించిన, కృషి చేస్తున్న ఏకయిక సంస్థ అని పేర్కొన్నారు. మా అసోసియేషన్ కృషితో జగిత్యాల జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మి స్తున్న వృద్ధాశ్రమ నిర్మాణం పూర్తయితే నిరాదరణకు గురవుతున్న వృద్ధు లకు ఊరట కలుగుతుందన్నారు. జిల్లా కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో వయో ధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్,జీవాకర్ రెడ్డి, ఎన్. శ్రీనివాస్ లు రాష్ట్రంలో నెంబర్.వన్ గా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెలముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు,కోయ్యేడ సత్యనారాయణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,కోశాధికారి లక్ష్మీ నారాయణ,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెల్మల ప్రభాకర్ రావు, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,నక్క ఇంద్రయ్య, దేవేందర్ రావు,కొక్కు నారాయణ, ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,పుత్రయ్య, త్యాగరాజు, యాకూబ్ హుస్సేన్,ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి,వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి,సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు,రామ్ చంద్రం,సింగం భాస్కర్, పుప్పాల నర్సింగా రావు,అనుమల్ల సత్తయ్య, కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ,దేవేంద్రమ్మ,బొబ్బాటి కరుణ,జిల్లా ,డివిజన్, మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల,వివిధ యువజన,మహిళా, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దోపిడి రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యం

నల్గొండ టౌన్ జూన్ 15 ప్రభాతవార్త:

దోపిడి రహిత సమాజ నిర్మాణమే సిపిఎం లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పెద్దబండ ఎప్పిఐ ఫంక్షన్ హాల్ లో 2 రోజులపాటు జరుగుతున్న సిపిఎం నల్గొండ నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ సమాజం దోపిడి కొనసాగిస్తూ పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు అందాలని సిపిఎం పోరాడుతుందని అన్నారు. కేంద్రంలో బిజెపి కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలు రద్దుచేసి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. రైతాంగానికి కనీసం మద్దతు చట్టం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్ముతూ సార్వభౌమత్వాన్ని ప్రజలకు కూలి భూమి అందే వరకు దోపిడి అంతమయ్యే వరకు ఎర్రజెండా ప్రజల గుండెల్లో ఉంటుందని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, మతం మతోన్మాదం ప్రతిఘటన ఉద్యమాలు అనే అంశంపై పిట్టల రవి బోధించారు.

ధర్మపురి వార్త

## యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దన్న,భీమన్న దేవునికి బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం తోపాటు చిల్వాకోడూర్ లో యాదవ సంఘం ఆధ్వర్యం లో సంఘ సభ్యులు పెద్దన్న,భీమన్న దేవునికి బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దన్న,భీమన్న దేవుళ్లకు మొక్కుల సందర్భంగా గ్రామం లోని ప్రతి సభ్యుల ఇంటి నుండి ఒగ్గుడోల్ల చప్పుల్లతో ఢమరుక నాదాల మధ్య స్వామి వారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు మంచిగా పండాలని మొక్కుకున్నారు. యాదవులందరూ కలిసి పెద్దన్న, భీమన్న దేవునికి ఒగ్గుడోల్ల తో బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గొల్లపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు సందవేణి గంగన్న, ఉపాధ్యక్షులు సందవేణి సతీష్, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, కోశాధికారి కాలువ కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్,నక్క కొమురయ్య,పెద్దిరాజ్,నక్క రాజయ్య,గోట్కూరి చెందు, తొట్ల సురేష్,బుచ్చన్న, శ్రీనివాస్, చందు, రాజశేఖర్, మధు, ఉమేష్, సందీప్ మరియు యాదవ్ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

◆ఆనందోత్సాహాలతో బోనమెత్తిన ముదిరాజులు

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోనీ గుల్లకోట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లికి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం ఆనందోత్సా హాలతో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.గ్రామంలోని ప్రధాన వీధులగుండా డప్పు చప్పుళ్లతో బోనాల ఊరేగింపు కన్నుల పండుగ గా సాగింది.అనంతరం పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.అందరినీ చల్లంగా కాపాడాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు వనం భీమరాజు,సంఘం సభ్యులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి పద్మ ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని రాయరావుపేట పడమటి సోమారం రైతు వేదిక ద్వారా మండల రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షి ంచే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతాంగానికి నూతన వ్యవసాయ సాంకేతికత, పరిజ్ఞానం రైతుల అనుసరిస్తున్నటువంటి నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవచ్చని

# పాలనలో తనదైన ప్రత్యేక ముద్ర

- ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీగా చర్యలు
- ఉత్తమ సేవలందిస్తున్న అందిస్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి నేటితో ఏడాది కాలం పూర్తి



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

**పేద ప్రజల కు విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి, పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే... ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, పకడ్బందీగా సమర్థవంతమైన పాలనను రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. సహజ వనరుల అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేస్తూ అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు... అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఏడాది పాలనపై స్పెషల్ స్టోరీ...**

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ...

లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ... జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్య, వైద్య వ్యవస్థల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ...జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ... విద్యాలయాల్లో వసతులు పరిశీలి స్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్సు, మ్యాథ్స్, ఇంగ్లీష్ తదితర పాఠాలు బోధిస్తూ.. వారిని వివిధ ప్రశ్నలు అడుగుతూ ప్రోత్సహి స్తున్నారు. లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు.విద్యార్థుల

### విద్యా బోధన పై ప్రత్యేక శ్రద్ధ....

పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించారు. జిల్లాకు ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఐదో ర్యాంకు వచ్చింది. అలాగే కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ విద్యార్థులకు 6వ తరగతి నుంచి 12 వ తరగతుల వారికి అన్ అకాడమీ ద్వారా ఐఐటీ, జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు. గత ఏడాది 3,269 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

### ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ...

జిల్లాలోని 486 ప్రభుత్వ పాఠశాలల్లో ఐసీటీ ల్యాబ్ సౌకర్యం కల్పిస్తూ డిజిటల్ మాధ్యమంలో బోధనను అందిస్తున్నది. ఆయా విద్య సంస్థల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా ఔట్ సోర్సింగ్ కింద టీచర్ల నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు నిర్వహణ అవసరమైన వారికి దంత చికిత్స, కంటి అద్దాలు పంపిణీ చేయించారు.

### స్త్రీ, శిశు, వృద్ధుల సంక్షేమానికి పటిష్ట చర్యలు... పేద విద్యార్థులకు ఆర్థిక భరోసా...

అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తూ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. కుటుంబంలో నిరాదరణకు గురైన వృద్ధులకు మండేపల్లిలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయాన్ని కల్పిస్తున్నారు. అలాగే వీర్నపల్లి మండలం గోనె నాయక్ తండాకి చెందిన బదావత్ మధులత ఐఐటీ చదువు నిమిత్తం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కింద 1 లక్షా 52 వేల రూపాయలు అందజేశారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన దోమకొండ లహరి అనే బదిర విద్యార్థినికి ఉన్నత చదువుల నిమిత్తం లక్షా 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ప్రభుత్వ వైద్య సేవలపై ఫోన్ లో ఆరా...జిల్లాకేంద్రం సిరిసిల్లలోని జిల్లా కేంద్ర దవాఖాన, వేములవాడ ఏరియా దవాఖాన, అన్ని మండలాల్లోని పీహెచ్సీలు, సీహెచ్సీలు క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణ, లోపల పారిశుధ్య చర్యలు, మందులు, వ్యాక్సిన్ల నిల్వలు, ఓపీ, ఇన్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు తెలుసుకొని వారితో కలెక్టర్ సెల్ ఫోన్లో మాట్లాడి, వైద్యం అందిస్తున్న తీరు, మందుల పంపిణీపై ఆరా తీస్తున్నారు. ఆయా దవాఖానల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా కాంట్రాక్టు కింద డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి అర్హులను ఎంపిక చేశారు.

### ప్రత్యేక చొరవతో...ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పన...

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణలో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు ఆయా ఎమర్జెన్సీ, ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు పూర్తి చేసి, నూతన బోర్ వెల్ వేయించడం జరిగింది. వసతులు మెరుగు పరిచేందుకు, వైద్య ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దాదాపు రూ. 22 లక్షలతో ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీహెచ్ సీల్లో గదుల మరమత్తు, విద్యుత్, సీసీ కెమెరాలు, జెనరేటర్ తదితర సౌక ర్యాలు కల్పించే పనులు చేయిస్తున్నారు.

## పేదల వైద్యానికి భరోసా... వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ....

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన చిన్నారి నయనశ్రీ క్యాన్సర్ తో బాధపడుతున్న నేపథ్యంలో 10 లక్షల రూపాయలు, అలాగే సిరిసిల్లలోని గణేష్ నగర్ కు చెందిన కోడం హరికిషన్ కొడుకు బోన్ క్యాన్సర్ తో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక సహాయం కోసం సంప్రదించగా లక్షా 42 వేల రూపాయలు, ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్యానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు అందజేశారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి దోహదం... చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ....సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులు, ఆర్డర్లపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ వారి సమస్యలు ఎప్పటి కప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి మరియు చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ వారికి ఆర్థిక అభివృద్ధి కి దోహదపడుతున్నారు. వేములవాడలో యారన్ డిపో మంజూరుకు ప్రత్యేక చొరవ చూపి విజయవంతంగా కొనసాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

### పేదలకు ఆర్థిక సహాయం, మనోధైర్యం కల్పిస్తూ... ఆపదలో ఉన్నవారికి మానవత్వంతో అండగా నిలుస్తూ...

సిరిసిల్లకు చెందిన నిరుపేద మహిళ గాజుల అఖిల ఉపాధి, కుటుంబ పోషణ నిమిత్తం జూకి కుట్టు మిషన్, అగ్ని ప్రమాదం సంభవించి, ఇల్లు కాలిపోయిన పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు ఆర్థిక చేయూత. అధికారిక పర్యటనలో ప్రమాదాలకు గురైన క్షతగాత్రులను, మతిస్థిమితం కోల్పోయిన అభాగ్యులను మానవత్వంతో వారికి అవసరమైన సహాయం అందిస్తూ ఆపదలో ఉన్న వారికి మనోధైర్యం ఇస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు.ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ పనులు...వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణతోపాటు పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిచే శంకుస్థాపన చేయించారు. వేములవాడలో రోడ్డు విస్తరణపై దృష్టి సారించి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందచేశారు.ప్రణాళిక బద్ధంగా పనులు వేగంగా చేపట్టేలా ముందుకు వెళ్తున్నారు. ఇటీవల శివరాత్రి వేడుకలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ముగిసేలా అధికారులతో ప్రణాళిక ప్రకారం పనులు చేయించారు. గోశాలలోని కోడెల సంరక్షణలో తన వంతు కృషి....తిప్పాపూర్ గోశాలలో అనారోగ్యానికి గురైన కొడెలకు పశుసంవర్ధక శాఖ వైద్య బృందంతో చికిత్స అందిస్తూ...వాటి సంరక్షణకు అన్ని చర్యలు దగ్గరుండి చేపడుతున్నారు. అర్హులైన రైతులకు మాత్రమే కోడెలు పంపిణీ చేయించేలా పకడ్బందీ ప్రణాళిక అమలు చేసి స్వయంగా పంపిణీ కార్యక్రమం లో పాల్గొని కోడెలను వ్యవసాయానికే వినియోగించాలని సూచిస్తున్నారు.

### విధుల్లో నిరక్ష్యం... అవినీతి అధికారులపై కఠిన చర్యలు...

విధుల్లో నిరక్ష్యం వహించిన, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటూ పరిపాలనాపరమైన సంస్కరణలు తీసుకువస్తూ ప్రభుత్వ సేవలను క్రమశిక్షణతో సకాలంలో ప్రజలకు అందిస్తున్నారు. వివిధ దినపత్రికల్లో రోజు ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారుల నుంచి రిజైండర్స్ క్రమం తప్పకుండా తెప్పించి ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నారు.



### ప్రభుత్వ భూములకు రక్షణ... సహజ వనరుల సంరక్షణ...

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వందలాది ఎకరాలను ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ భూములకు రక్షణగా నిలిచారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ లే ఔట్లకు అడ్డుకట్ట వేశారు. సిరిసిల్లలోని వివిధ వాణిజ్య సముదాయాలకు కాలం చెల్లిన ట్రేడ్ లైసెన్సులు జరిమానాలు విధించి తిరిగి జారీ చేయిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అర్హులైన పేదవారికి పారదర్శకంగా అందజేత...రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను రికార్డు స్థాయిలో పారదర్శకంగా అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పంపిణీ చేసి, నిర్మాణాలు త్వరగా చేపట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. పైరవీలు, అవినీతికి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పేదవారు తమ సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కలెక్టర్‌కు లబ్దిదారులు ఇటీవల కలెక్టరేట్ కు వచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.









